THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గొప్ప తగ్గింపు అమ్మకం
కంచి, ధర్మవరం, పెనుగొండ, కొంగుబుడి, ఆర్ని, మైసూర్ సిల్క్ పట్టుచీరలు మరియు కాటన్ చీరలు, కోయంబత్తూరు, పొంగయూర్, గుంటూరు, గద్వాల, మధుర, అస్సాం, చందేరి
15 % నుండి 80 % తగ్గింపు ఆగస్టు 1 నుంచి 31 వరకు
బెజుగం వెంకయ్య
పట్టుల వ్యాపారస్తులు, రాష్ట్రపతిరోడ్డు. సికింద్రాబాద్ ఫోన్: 72848
(Kuchi)

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

ఫోన్: 46997
హోటల్ అజంతా
(అందాల ఆంధ్ర రాజధాని హైదరాబాద్ సంకూరగి కోఠి సెంటరులో ఇండియన్ బ్యాంకుపైన)
పరిశుభ్రమైన మాంసాహార, శాకాహారశాల
ఇంటిని మరిపించే రుచి, శుచి
ప్రొపయిటరు: అట్లూరి నారాయణ ప్రసాద్ (PP)

సంపుటి 18 సంచిక 209 | హైద్రాబాదు ఆదివారం 8 ఆగస్టు 1965 6 పేజీలు 10 పైసలు | స్థాపితం: 1926 రి. నెం. H 92

రేషన్ దుకాణాల్లో మంచిధాన్యం ఇప్పిస్తామని శ్రీపాయ్ హామీ

భారతదేశ రక్షణ కార్యక్రమాలు

విదేశీ ద్రవ్యపు కొరతవలన దెబ్బతినవని ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7

విదేశీ మారక ద్రవ్యం కొరతవలన దేశరక్షణ కార్యాలు దెబ్బతినకుండా చూస్తామని భారతప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ప్రకటించారు. జాతీయ రక్షణ సమితిలో ప్రసంగిస్తూ పిరి విషయాన్ని చెప్పారు.

దేశరక్షణ శాఖ అవసరాల దృష్ట్యా చూచినప్పుడు కచ్ ఒప్పందం కుదుర్చుకోడంలో భారత ప్రభుత్వం సరిగానే వ్యవహరించిందని ఆ ఒప్పందం భారత దేశపు వాదనలకు అనుగుణంగానేఉన్నదని శ్రీ శాస్త్రి వివరించారు.

కాశ్మీర్, కచ్, మరి ఇతరచోట్ల భారత సైనికులు ధైర్యంగా తమ పాత్ర నిర్వహించినందుకు ప్రధాని వారిని అభినందించారు. మన ఆఫీసర్లు, జవానులు దేశానికి ప్రతిష్ఠ తెచ్చారని అన్నారు.

అంతర్జాతీయ పరిస్థితిని ప్రస్తావిస్తూ వియత్నాంలో శాంతిని నెలకొల్పుటకు తగినప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీ శాస్త్రి చెప్పారు. శాంతియుత పంథాదింపుల ద్వారా వియత్నామ్ సమస్య పరిష్కరించబడాలని భారత దేశం కోరుతున్నదని, అందుకు జరుగుతున్న ప్రయత్నాలు తప్పక సఫలమవుతాయని తాము ఆశిస్తున్నామని అన్నారు.

ఈ సమావేశానికి మూడు దళాల సేనాపతులు హాజరయినారు. సర్వసైన్యాధ్యక్షులు ప్రసంగిస్తూ ఎమర్జన్సీ ఆపీసర్లు తగిన శిక్షణపొందకుండా రంగములో దిగవలసి వచ్చినప్పటికి వారు చక్కగా వ్యవహరించారని అన్నారు.

విమానదళ సర్వసేనాని, నౌకాదళ సర్వసేనాని ప్రసంగిస్తూ దేశరక్షణకు తమ తమశాఖలుచేస్తున్న కృషిని, భవిష్యత్ కార్యక్రమాన్ని వివరించారు.

శ్రీజయప్రకాశ్‌కు మేగ్సేసే అవార్డు

మనీలా, ఆగస్టు 7

సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు ఈసంవత్సరం మెగ్సేసే అవార్డు లభించింది. ఉత్తమ ప్రజాసేవకుగాను ప్రతియేటా ప్రపంచములోని ఏ ప్రముఖునికైనా ఈఅవార్డు మతిని ఇవ్వాలని ఫిలిప్పైన్స్ ప్రభుత్వము నిర్ణయించి మాజీ అధ్యక్షుడు మాగ్సేసే పేరున ఈ అవార్డును ఇస్తూ ఉంది.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వ్యక్తి స్వేచ్ఛకు ప్రాముఖ్యత ఇస్తూ వ్యక్తి అవసరాల కనుగుణముగా సమాజాన్ని నిర్మించుకొనడానికి వీలుగా గ్రామప్రజల చైతన్యానికి పంచాయత్ రాజ్ విధానముద్వారా బాట చూపారని సర్వోదయ సాధనముద్వారా 10 వేల మంది స్వచ్ఛంద సేవకులతో గ్రామ ప్రాంతాలలో భావ విప్లవము తీసుకొచ్చారని ఈఅవార్డును ప్రకటిస్తూ పేర్కొన్నారు.

గాంధీజీ అడుగు జాడలలో నడుస్తూ విషమ సమస్యలకు అహింసా విధానమే పరిష్కారమని శ్రీజయప్రకాశ్ కృషి చేస్తున్నారని, టిబెట్టు ప్రజలపై చైనా నియంతృత్వము పీడించలేకపోతున్నదని తన దేశప్రజలను ముందుగానే హెచ్చరించిన వాడని, అధికార రాజకీయాలను, గతిశాస్త్రపు భౌతిక వాదాన్ని త్యజించి తన ప్రజలకు విషమ పరిస్థితులలో ప్రోవచూపుతున్నవాడని యీ జవహరుమతి ప్రకటనలో ప్రశంసించారు.

కామన్వెల్తునుండి విడివడి స్వాతంత్ర్య ప్రకటన

రొడీషియా ప్రధాని స్మిత్ ఉద్యమం

సాలిస్బరీ ఆగస్టు 7

కామన్వెల్తునుండి వేరుపడి పోయి దక్షిణ రొడీషియా స్వతంత్రదేశము అవుతుందని కాను విశ్వసిస్తున్నట్లు రొడీషియా ప్రధాని ఇయాన్ స్మిత్ నేడన్నాడు. దేశములో శేషముగా విజయవంతముగా ఈ ఉద్యమాన్ని నడుపవచ్చునని స్మిత్ తన పార్టీ వారికి సలహా ఇచ్చాడు. రొడీషియా స్వతంత్రదేశమైతే పరిగణించే దేశాలు చాలా ఉన్నాయట.

రొడీషియా అధికారపక్ష కాంగ్రెసులో తనపై వ్యక్తిగతంగా విశ్వాసం ఉంచాల్సిందిగా ప్రతిపాదించిన తీర్మానంపై జవాబిస్తూ స్మిత్ నేడు ఈమాట లన్నాడు.

నాల్గుకోట్ల పెట్టుబడితో టూరిజంహోటలు కార్పొరేషన్

కొత్తఢిల్లీ, ఆగస్టు 7

భారతీయ టూరిజం హోటలు కార్పొరేషన్‌కు డైరెక్టర్ల బోర్డును నిర్ణయిస్తూ భారత ప్రభుత్వము ప్రకటన చేసింది.

ఈబోర్డుకు చైర్మన్‌గా విమాన యానశాఖ కార్యదర్శి శ్రీ ఎ. శంకరును, మేనేజింగ్ డైరెక్టరుగా శ్రీ గజరిజ సింగును నియమించారు.

ఈ కార్పొరేషన్‌కు అనుమతించబడిన పెట్టుబడి నాలుగు కోట్ల రూపాయలు. విహార యాత్రాకేంద్రాలలో కొత్త హోటళ్ళను ఈసంస్థ నిర్మిస్తుంది. ప్రస్తుత దేశములో ఉన్న 20 టూరిస్టు బంగళాలు, హోటళ్లు ఈసంస్థ యాజమాన్యము క్రిందకు వెడతాయి.

మైసూరులో మరో కేంద్ర పరిశ్రమ

నేలను ప్రత్యే భారీయంత్రాల కర్మాగారం డిసెంబరుకు సిద్ధం

న్యూఢిల్లీ, ఆగస్టు 7

మైసూరురాష్ట్రములో కోరాదు కొట్గగనులవద్ద నేలను త్రవ్వే భారీయంత్రాల కర్మాగారాన్ని కేంద్ర రక్షణశాఖ ఆధ్వర్యాన ఏర్పాటు చేస్తున్నారు. 80కోట్ల వ్యయంతో ఏర్పాటయ్యే ఈ కర్మాగారం ఈ సంవత్సరాంతానికి పనిప్రారంభిస్తుందని భావించబడుతున్నది. నేడు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప కేంద్ర రక్షణ ఉత్పత్తి ఎ.ఎం. థామస్‌ను కలిసి ఈ కర్మాగారం నిర్మాణ ప్రగతిని గురించి ముచ్చటించారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రిని కలిసి మాట్లాడారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టును త్రవ్వడం దేవట్లాలన్న అంశాన్ని ఇరువురూ పరిశీలించినట్లు భావించబడుతున్నది.

వియత్నాం పట్ల చైనా వైఖరికి ఉగాండా సమర్థన

కరాచీలో మిల్టన్ ఒబోటే ప్రకటన

కరాచి, ఆగస్టు 7

వియత్నాంసమస్యపై తన దేశము చైనా వైఖరినే సమర్థిస్తున్నదని నేడు ఇక్కడ ఉగాండా ప్రధానమంత్రి డా॥ మిల్టన్ ఒబోటె ప్రకటించారు.

న్యూఢిల్లీనుండి స్వదేశానికి తిరిగి వెడుతూ కరాచి విమానాశ్రయంలో స్వల్పకాలంపాటు ఆగినపుడు ఆయన పత్రికావిలేఖరులతో ముచ్చటించారు. వియత్నాం సమస్య శాంతియుతముగా త్వరితంగా పరిష్కరించబడాలని ఆయన కోరారు.

ఐక్యరాజ్యసమితిలో చైనాకు స్థానమివ్వాలని మొదటి నుండి ఉగాండా కోరుతూనే వుందని, వియత్నాంలో జయటివారి జోక్యము లేకుండా సమస్యను పరిష్కరించడాన్ని తన దేశము ఎల్లప్పటికీఇష్టపడగలదని భారత-పాక్ దేశాలు స్నేహవాంఛతో-శాంతియుతముగా కాశ్మీర్ సమస్యతోబాటు అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని డా॥ ఒబోటే అన్నారు.

ఏలేశ్వరం గ్రామవాసులకు పునరావాసకల్పన

శాసనసభలో రెవెన్యూమంత్రి వివరణ

హైద్రాబాదు, ఆగస్టు 7

ఈ సంవత్సరము సాగార్జునసాగర్ రిజర్వాయరు నిర్మాణం పూర్తి కాగానే ఏలేశ్వరంగ్రామం ముంపునకు గురిఅవుతుంది కాబట్టి ఆ గ్రామములోని 818 కుటుంబాలలో 268 కుటుంబాలకు పునరావాసము కల్పించవలసివుందని నేడు శాసనసభలో రెవెన్యూ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి వెల్లడించారు. ఈగ్రామం మునిగిపోవడం వల్ల మొత్తం జనాభా 1,158మంది మరోచోటికి తరలిపోవలసివుంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇం) శ్రీ పల్లాపర్వతరెడ్డి (కమ్యూ) ప్రవేశపెట్టిన కాలింగ అటెన్షన్ తీర్మానానికి శ్రీ రామచంద్రారెడ్డి సమాధానమిస్తూ ఇంతవరకు ఈ గ్రామములోని 85 కుటుంబాలకు తెలిదేవరపల్లి పునరావాసకేంద్రంలో పునరావాసము కల్పించబడిందని చెప్పారు. మిగతా 268 కుటుంబాలు గ్రామాన్ని ఖాళీ చేయాలిసాని ప్రస్తుతంఉన్నపునరావాస కేంద్రంలో ఎక్కడా నివసించడానికి అంగీకరించలేదు. వారందరూ కంబాలపల్లి రిజర్వుఫ్లాట్ అడవిలో పునరావాసాన్ని ఏర్పరుచుకోడానికి సిద్ధపడినారని మంత్రి వివరించారు.

ఈ కుటుంబాలకు భూములను ఇచ్చి వారు తమ వ్యవసాయవృత్తిని కొనసాగించుకోడానికి వీలుగా ప్రభుత్వము వెంటనే చర్య తీసుకుంటూవుందని మంత్రి అన్నారు.

"ప్రజలు దొరికినంత దాచుకొనే తత్వాన్ని విడనాడితోడ్పడాలి"

కల్తీధాన్యవ్యాపార సమస్యల ప్రదర్శనం, కన్సూమర్ సమస్యలపైనగరంలో గోష్ఠిని ప్రారంభిస్తూ భారతాహారసంస్థ అధ్యక్షుని అభిభాషణ

హైదరాబాద్, ఆగస్టు 7

హైద్రాబాద్‌లోను ఇతర పట్టణాలలోనూ రేషనింగ్ ప్రవేశపెట్టినప్పుడు మేలురకం ధాన్యం ప్రజలకు అందజేసే బాధ్యత భారతాహార సంస్థమీద ఉంటుందనీ మునుపటివలె ఏపరుకు పడితే అవసరుకు రేషన్ దుకాణాలలో అమ్మించడము జరుగదనీ నేడు భారతాహార సంస్థ అధ్యక్షుడు శ్రీ టి. ఏ. పాయ్ హామీ ఇచ్చారు.

నేటి సాయంత్రము ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్, భారత సేవక సమాజ్ జాతీయ కన్సూమర్ సర్వీసుల సంయుక్తాధ్వర్యాన ప్రారంభమైన మూడుదినాల గోష్ఠికి శ్రీ పాయ్ అధ్యక్షత వహించారు.

ఈనాడు ఆహార సమస్య కేవలం అధికోత్పత్తికి సంబంధించినదే కాదనీ తగినంత ధాన్యం అర్హమైన వాణ్యత కలది సరిగా పంపిణీ కావడం కూడా ఈసమస్యలో భాగమనీ శ్రీ పాయ్ అన్నారు. దీని పరిష్కారానికి ప్రభుత్వానికితోడుగా కొనుగోలుదార్లు కూడా కృషిచేయాలి అత్యవసర వస్తువుల్ని దొరికినంత మేరకు సంపాదించుకొని ఇంట్లో పెట్టుకుందామన్న వైఖరిని విడిచిపెట్టి సమస్యాపరిష్కారానికి మార్గం సుగమం కావించాలిందిగా ఆయన కొనుగోలుదార్లకు విజ్ఞప్తి కావించారు. దబ్బున్నవారు పరధరకైనా సరే సరుకును కొనడము వల్ల కూడా ధరలు పెరుగుతున్నాయని శ్రీ పాయ్ పేర్కొన్నారు. ఈధరల పెరుగుదలను, కల్తీ వ్యాపారాన్ని నిరోధించడానికి కొంత సామాజిక చైతన్యము కూడా అవసరమని శ్రీ పాయ్ అన్నారు. ప్రజలకు కూడా రేషనింగ్ సమయంలో తగినంత ధాన్యం తగినంతగా దొరకదేమోఅన్న అనుమానముతో ఇప్పటినుండీ దాచి ఉంచుకోడం పెరగరాదు. రేషనింగ్ సమయంలో మంచిధాన్యం ఇప్పించగలమని హామీ ఇస్తున్నాను అని శ్రీ పాయ్ అన్నారు.

ఈ గోష్ఠిని, ఈసందర్భంగా ఏర్పాటైన కల్తీ ఆహార వ్యాపార వ్యవహారాల ప్రదర్శనను రాష్ట్రీయ మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి ప్రారంభించారు. ఈ గోష్ఠిని, ప్రదర్శనను ఏర్పాటుచేసిన భారత సేవక సమాజ కృషిని మంత్రి అభినందించారు. వీటి వల్ల ప్రజలకు కొంతయినా మేలుజరిగితే ప్రభుత్వం ఈ కార్యక్రమాలకు ధన సహాయము చేయడానికి కూడా వెనుకాడబోదని డా॥ చెన్నారెడ్డి అన్నారు. దేశము పేదతనానికి కల్తీవ్యాపారానికి ఏమీ సంబంధంలేదనీ ధనికదేశాల్లోను అభివృద్ధి పొందిన దేశాలలోనూ కూడా యీ ఆహార కల్తీ వ్యాపారాలున్నాయనీ ఆయన అన్నారు. ప్రజలు ఆహార అలవాట్లను మార్చుకోడము కూడా ఆహార సమస్యా పరిష్కారానికి ఒక మార్గమని ఆయన సూచించారు.

మేయర్ శ్రీ ఎం. ఆర్. శ్యాంరావు స్వాగతోపన్యాసమిచ్చారు. కొనుగోలుదారుల సమస్యలు ఈమధ్య ఇబ్బడిముబ్బడి అయినమాట వాస్తవమేనని అయితే కొనుగోలుదార్లు కూడా ఇక యీ పరిస్థితులు మారవులే అని నిస్తేజంగా వ్యవహరించడమువల్ల కూడా వ్యాపారస్తులు అవకాశము తీసుకొంటున్నారనీ ప్రభుత్వము ఎన్నో చర్యలు తీసుకుంటున్నా ధరల పెరుగుదల పూర్తిగా నిరోధింపబడలేదనీ శ్రీ శ్యామరావు అన్నారు.

ఢిల్లీలోని జాతీయ కన్సూమర్ సర్వీసు డైరెక్టరు శ్రీ టి.ఎల్. మల్హోత్రా తమ సంస్థ కృషిని ధరలు అదుపులో పెట్టడానికి కామనుసరించిన విధానాలను తెలియజేస్తూ గోష్ఠిలో ప్రసంగించారు. రాష్ట్రీయ సేవక సమాజ అధ్యక్షుడు శ్రీ ఎం. నరసింగరావు కూడా ప్రసంగించారు. మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీసంఘాధ్యక్షుడు శ్రీ జగజీవన్‌ప్రసాద్ ధన్యవాదాలర్పించారు.

కచ్ ఒప్పందాన్ని ఎ. ఐ. సి. సి. లో ఆమోదించినట్లే

శ్రీ కామరాజు వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7

కచ్ యుద్ధవిరమణ ఒప్పందాన్ని బెంగుళూరు ఎ. ఐ. సి. సి. సమావేశాలలో ఆమోదించినట్లేనని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు నేడన్నారు. ప్రధాని ఎ. ఐ. సి. సి. లో ప్రకటన చేసినాక కచ్ వివాదాలపై చర్చకు సమయము లేకపోయిందనీ కాని ఎవరూ అసలు అభ్యంతరాలు అడేవి ఇలా తెలుపనే లేదని కాగా ఆఒప్పందాన్ని ఆమోదించినట్లేనని శ్రీ కామరాజు వివరించారు.

గోవా: పార్లమెంటరీ బోర్డు

గోవా భవిష్యత్తును గురించిన పరిశీలనకై కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఈనెల మూడో వారములో సమావేశము కానున్నట్లుకూడా శ్రీ కామరాజు నేడన్నారు. ప్రధానితో సమాలోచించి సమావేశానికి తేదీ నిర్ణయించబడుతుంది. మహారాష్ట్ర ప్రభుత్వము తమ వైఖరికి మార్పుండదని తెలుపుతున్నదట. నేడు మైసూరు ముఖ్యమంత్రి ప్రధానినికలిశారుకూడా. ఆగస్టు 16 న కచ్ ఒప్పందంపై లోక సభ చర్చ

కచ్ ఒప్పందంమీద ఆగస్టు 16 న పార్లమెంటు వర్షాకాల సమావేశపు మొదటిదినంనాడే-లోక సభలో చర్చ జరుగుతుందని తెలుస్తున్నది. ప్రశ్నోత్తరాల సమయంకాగానే ప్రధాని ఒక ప్రకటనచేసి ఒక తీర్మానాన్ని కూడా ప్రతిపాదిస్తారు.

గూడ్సువ్యాగెన్‌లు పట్టాలు తప్పిన వైనం

సికింద్రాబాద్, ఆగస్టు 7

సికింద్రాబాదు - మన్మాడ్ మీటర్ గేజ్‌పై ఉన్న వాగపూర్ - ధారూర్ స్టేషన్‌ల మధ్య నేటి ఉదయము ఒక గూడ్సురైలులోని రెండు వ్యాగెన్‌లు పట్టాలు తప్పాయి. అతరువాత సాయంత్రమే ఆవ్యాగెన్‌లను పట్టాలపై ఎక్కించి రైలు మార్గాన్ని నిరాటంకం చేశారు.

రైల్వేబోర్డు అధ్యక్షుడుగా శ్రీ కృపాల్ సింగ్

న్యూఢిల్లీ, ఆగస్టు 7

రైల్వేబోర్డుఅధ్యక్షుడుగా రవాణా విభాగం అధిపతిగా ఉంటున్న సభ్యుడు శ్రీకృపాల్ సింగ్ నియమించబడ్డారు. ఆయన నేడు ధార్జి తీసుకున్నారు కూడా.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కేరళ పర్యటన

హైదరాబాద్, ఆగస్టు 7

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టం థానుపిళ్ళై ఆగస్టు 22 వ విమానంలో కైలుదేశ వెళ్ళి 23 మంది 30 వరకు కేరళలో పర్యటిస్తారు.

మరోపది రోజులలో శ్రీసుందరయ్య మాస్కో ప్రయాణం

ఢిల్లీనుండి తిరిగి వచ్చి శ్రీ నంబూదిరిపాద్ పరామర్శ

హైద్రాబాద్, ఆగస్టు 7

ఢిల్లీలో హోంమంత్రితో సంప్రదింపులు జరిపిన తరువాత నేడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూదిరిపాద్ హైద్రాబాద్ వచ్చారు. వచ్చిన వెంటనే ఆయన ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యను కలిశారు. శ్రీసుందరయ్యను మాస్కో పంపించి అక్కడ ఉదరప్రదేశానికి ఆపరేషన్ చేయించేందుకు జరుగుతున్న ఏర్పాట్లను గురించి ఇరువురూ మాట్లాడుకున్నారని తెలుస్తున్నది.

కాను మాస్కో వెళ్ళి చికిత్స జరిపించుకోవాలను కుంటున్నానని అందుకు భారత ప్రభుత్వము, రష్యాప్రభుత్వము సమ్మతించాయనీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీనుండి రాకదానికై కాను ఎదురు చూస్తున్నానని శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు.

కాను ఢిల్లీ వెళ్ళి అక్కడి నుండి మాస్కో వెళ్తానని ఆశిస్తున్నాంటికి పదిరోజులు పట్టవచ్చునని శ్రీ సుందరయ్య ప్రస్తావించారు.

14న కచ్ యుద్ధ ఖయిదీల పరటాయింపు

కరాచీ ఆగస్టు 7

కచ్ సరిహద్దు పోరాటములో పాకిస్తాన్, భారతదేశాల సేనలకు వశమైన యుద్ధ ఖయిదీల పరటాయింపు ఆగస్టు 14న జరుగుతుందని ఈ రాత్రి పాకిస్తాన్ రేడియో ప్రకటించింది. పాక్ నిర్బంధంలో 40మంది భారత సైనికులున్నట్లు పాక్ పక్షికులు వాదాయి.

పాకిస్తాన్ అణురియాక్టరును నడుపుటకు జపాన్ సహాయం

టోక్యో, ఆగస్టు 7

ఈతరలోనువలెఉండే అణురియాక్టరునుక్రినడుపుటలోపాకిస్తాన్‌కుసహాయం చేయుటకు జపాన్ అణుపరిశోధన సంస్థ అంగీకరించినట్లు జపాన్ వార్తా సంస్థ ప్రకటించింది.

ప్రస్తుతంపాకిస్తాన్‌లో నిర్మాణంలో ఉన్న అణురియాక్టరు ఉత్పత్తి శక్తి 5000 కిలోవాట్లు.

4వపరణాళికఅంచనా 21 వేల కోట్లు

ఆగస్టు 10, 11 తేదీల్లో తుదిస్వరూపంపై ప్లానింగ్‌కమీషన్ కూలంకష పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 7

నాల్గో పంచవర్ష ప్రణాళికను గురించి ప్లానింగ్ కమీషన్ ప్రతిపాదనలు ఆగస్టు 10వ తేదీన ప్రధానికి నివేదించబడుతాయి. వారము దినాలుగా కేంద్రార్థిక మంత్రితో ప్లానింగు కమీషన్ నాలుగో ప్రణాళికను గురించి కూలంకషంగా సమాలోచనలు జరిపింది.

ప్లానింగ్ కమీషన్ సంపూర్ణ సమావేశానికి ఆగస్టు 10, 11 తేదీలలో ప్రధాని శ్రీ లాల్ బహద్దరు శాస్త్రి అధ్యక్షత వహిస్తారు. (మునుపు యీ సమావేశాలు 9, 10 తేదీలలో జరుగుతాయనుకున్నారు.) ప్రణాళికఅంచనా వ్యయాన్ని ఆర్థిక వనరుల అవసరాలకు దరిదాపులలో నిర్ణయించడము మంచిదని ప్లానింగ్ కమీషన్, ఆర్థిక మంత్రి అభిప్రాయ పడినట్లు తెలుస్తున్నది. అవసరాలకు తగినరీతిగా అభివృద్ధి ప్రణాళికల్ని నిర్వహించుకోడానికిగాను అదనపు ఆదాయాలు సమకూర్చుకొనే దుకు రాజకీయ స్థాయి నిర్ణయాలుకూడా అవసరమని భావించబడుతున్నది. అసలు నాల్గో పంచవర్ష అంచనా 22600 కోట్లు అనుకున్నారు. కిందటేడు జాతీయాభివృద్ధి మండలి 21510 కోట్లుగా నిర్ణయించింది. ఇప్పుడు ప్రణాళిక అంచనా 25వేల కోట్లు ఉండవచ్చునని తెలుస్తున్నది. విదేశీ ద్రవ్యపరిస్థితి, ధరల పరిస్థితులవల్ల ప్రణాళిక అంచనాను గురించి పునరాలోచించవలసి వచ్చిందే గాని గత వారం దినాల సమాలోచనల్లో మూ ఎన్నడూ ప్రణాళికను కొన్నాళ్ళు వాయిదా వేయాలనిగాని ప్రణాళికకు విశ్రాంతి నిద్దామనిగాని మాటేరాలేదని అధికారవర్గాల తెలుస్తున్నది. జాతీయాభివృద్ధిమండలి సెప్టెంబరు 5, 6 తేదీలలో సమావేశమౌతుంది.

నాల్గో ప్రణాళిక మొదటి సంవత్సరము పథకము వివరాలను ప్లానింగ్ కమీషన్ ప్రధాని పరిశీలనకై తయారు చేయడము పూర్తయింది కూడా. మూడో ప్రణాళిక ఆఖరు సంవత్సరం అంచనాలను, అనవసర ఆర్థిక వనరుల్ని ఆధారము చేసుకొని నాల్గో ప్రణాళిక తొలి సంవత్సరము పథకాలు తయారవుతున్నాయని తెలుస్తున్నది. యీ 1966-67 ప్రణాళిక 1965 సంవత్సరాంతానికి తయారై రాష్ట్రాలలో చర్చించబడవలసి ఉంటుంది. అప్పుడే ఈ ప్రణాళిక పథకాలు కేంద్రరాష్ట్ర బడ్జెటులలో చేరడానికి అవకాశము ఉంటుంది.

జ్ఞాపకాలను ఇంజెక్టు చేసే క్రొత్త ప్రయోగం

లాస్ ఏంజిల్స్, ఆగస్టు 7

ఒకవ్యక్తి జ్ఞాపకాలన్నింటిని మరో వ్యక్తి రక్తంలోకి ఇంజెక్షన్ ద్వారా ఎక్కించే అవకాశాలు పున్నాయని మొన్న ఇక్కడకొందరు శాస్త్రవేత్తలు కొత్తగా కనిపెట్టారు.

మనస్తత్వ శాస్త్రవేత్తలైన శాస్త్రజ్ఞులు మొదలు కొన్ని ఎలుకలపై ప్రయోగాలుచేశారు. ఆ ప్రయోగాలు సఫలమై కారు ఆశించిన ఫలితాన్ని ఇచ్చాయి. ఈసిద్ధాంతే మనుష్యులపై కూడా ప్రయోగిస్తే ఒకరి జ్ఞాపకాలను మరొక్కరు ఒక్క ఇంజెక్షన్ ద్వారా పొందవచ్చునని వీరు అంటున్నారు. ఏవిషయాన్ని నేర్చుకోవాలన్నా ఇక మనుష్యులకు మరీ సులభసాధ్యమై పోతుంది.

కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో మనస్తత్వ శాస్త్రంలో అసిస్టెంటు ఆచార్యపదవిని నిర్వహిస్తున్న డా॥ అలెన్ జాకబ్‌సన్, మిగతా కొందరి మనస్తత్వ శాస్త్రవేత్తల సహాయంతో కొన్ని ఎలుకలకు ప్రత్యేకంగా రూపొందించిన కొన్నివస్తువులను చేర్చారు. ఆశిక్షణపొందిన ఎలుకలుండి రక్త పరమాణువులను తీసి శిక్షణ పొందని ఎలుకలకు ఇంజెక్షన్ ద్వారా ఎక్కించారు.

ఇంజెక్టు చేయబడిన ఆరక్త పరమాణువులను రిబోన్యూక్లియోయిడ్ (ఆర్.యన్.ఎ)తో కలుపుతారు. ఈ ఆర్.యన్.ఎ పరమాణువు, పైరసాయన మిశ్రమంతో వెనుకటి జ్ఞాపకాలను తనతోపాటు భద్రంగా రవాణా చేయగలుగుతుంది.

వ్యవసాయోత్పత్తుల మార్కెటింగు బిల్లు

సెలెక్టుకమిటీకి పంపుటకు శాసనసభ నిర్ణయం

హైద్రాబాద్, ఆగస్టు 7

వ్యవసాయోత్పత్తుల, పశువుల మార్కెటింగుబిల్లు 24 గురు సభ్యులు ఉన్న సెలెక్టుకమిటీకి నివేదించుటకు నేడు శాసనసభస్మమతించింది ఈసెలెక్టు కమిటీలో శాసనసభ సభ్యులు 18 మంది శాసన మండలి సభ్యులు ఆర్గురు ఉంటారు.

ఈబిల్లు వ్యవసాయోత్పత్తుల, పశువుల పాలు, వెన్న, చర్మాలవంటి పశువుల వలన లభించే వాటిని విక్రయించే మార్కెట్లను క్రమబద్ధం చేస్తుంది.

వ్యవసాయదారులను, పశువుల యజమానులను, మార్కెటుకమిటీలో నియమించే సూచనాన్ని ప్రతిపాదించారు. (లైసెన్సు పొందిన వ్యాపారులు ఈ కమిటీకి ఎన్నుకొనబడే అవకాశం ఈ బిల్లులో కల్పించబడింది.)

ఉత్పత్తిదారులకు ఈ బిల్లు వలన లాభం కలగాలంటే దానిలో తీవ్రమైన మార్పులను ప్రవేశపెట్టాలని స్వతంత్ర పార్టీ సభ్యులు శ్రీ రాజగోపాల నాయుడు సూచించారు. బిల్లు ఇప్పుడు ఉన్న రూపంలో వ్యవసాయదారులకి తగిన రక్షణ కల్పించలేదన్నారు.

తర్వాత ప్రశ్నకాలే హాల్లో, కమిషన్, కోశాధికారులకుం ఎంతో నిర్ణయించే బదులు ఆనిర్ణయాన్ని బిల్లులో చేర్పటం ఉచితమని సేషనల్ డెమోక్రాటిక్ సభ్యులు శ్రీ రాం గోపాల్ రెడ్డి సూచించారు

ప్రస్తుతము అమల్లోఉన్న చట్టము ప్రకారము కమిషన్ నూరింట ఒకటి నుండి రెండు వంతుల వరకూ ఉండవచ్చు. కాని ఈసమయము నూరింట అరవైపాళ కంటె మించి ఉండకూడదన్నారు. కష్టించేరైతులకు చేబ్యాపారస్తులకి, వారిపిల్లలకు అధికలాభాలు వస్తున్నాయని శ్రీ రెడ్డి అన్నారు. మార్కెటుకు రైతుతెచ్చే సరుకును, న్యాయంగా మూచేవర్తాట్లుఉండాలని కూడా వీరు సూచించారు.

సభ్యులు చేసిన సూచనలను సెలెక్టు కమిటీ పరిశీలిస్తుందని చర్చకు జవాబు చెబుతూ వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి అన్నారు. ఉత్పత్తిదార్లు, మార్కెటు కమిటీల్లో ఎన్నుకొనడంకు కాము వ్యతిరేకులము కాదన్నారు. బిల్లులో 59రకాల వ్యవసాయోత్పత్తులను చేర్చామనిచెప్పారు. ఈసరుకులను ఉత్పత్తిచేసే వారంతా కలిసే నియోజకవర్గంగా ఏర్పడతారని మంత్రి వివరించారు.

విదేశాలలోని పిట్టాంగ్ స్థావరాలమీద కూడా దాడి

దక్షిణ వియత్నాం ప్రధాని ప్రకటన

సైగాన్, ఆగస్టు 7

ఇకముందు వియత్‌కాంగ్ దళాలు స్థావరాలు పరదేశాలలో వున్నా (ఎక్కడైనా సరే) వాటిపై దాడులను కురిపించి ధ్వంసం చేయక తప్పదని నేడు ఇక్కడ దక్షిణ వియత్నాం ప్రధాని పర్ వైస్ మార్షల్ గూయెన్ కావో ప్రకటించారు

పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కమ్యూనిస్టులను ఎదుర్కోడానికి ఆగ్నేయాసియా దేశాలన్నీ ఏకం కావాలని ఆయనకోరారు.

ఇందోరులో ప్రశాంత స్థితి

ఇందోర్, ఆగస్టు 7

మూడురోజులుగా అల్లకల్లోలంగా ఉన్న ఇందోర్‌లో తిరిగి ప్రశాంతత నెలకొన్నది. నేటి ఉదయం ఆరుగంటలకు కర్ఫ్యూ తొలగించారు.

కాల్పి పోలీసు వ్యాన్ ఒకటి మీద కొన్ని ప్రాంతాలలో రాళ్ళువేయటం తప్ప మరెట్టి సంఘటనలు జరుగలేదని మేజస్ట్రేటు పత్రికల వారికి చెప్పారు. విద్యాలయాలకు విద్యార్థులు వెళుతున్నారని ప్రకటించారు.

సహకారరంగంలో మార్కెటింగు, ప్రాసెసింగు సౌకర్యాల విస్తరణ

ఉన్నతస్థాయీ సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 7

చతుర్థ ప్రణాళికాకాలంలో సహకార రంగంలో మార్కెటింగు, ప్రాసెసింగు సౌకర్యాలనూ, పరుకునిలవ, సరఫరా సౌకర్యాలనూ పెంపొందించేందుకు తీసుకోదగు చర్యలనుగురించి యిక్కడ ఈనెల 9 వ తేదీనుంచి 11వ తేదీవరకూ జరిగే సమావేశములో చర్చలు జరుగుతాయి. సమాజవికాస సహకార వ్యవహారాల కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. డె ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు. కేంద్ర సహకార సంఘాల ప్రధాన నిర్వహణాధికారులూ, సహకార మార్కెటింగు శాఖల అధికారులూ హాజరవుతారు. సహకార సంఘాలద్వారా వ్యవసాయోత్పత్తుల అంతరాష్ట్రీయ వ్యాపారాన్ని పెంపొందించే విషయాన్నిగురించీ, సహకార సంఘాలద్వారా ఆహారధాన్యాలకు మార్కెటింగు సౌకర్యాలను కల్పించడంలో ఎదుర్కొనవలసివచ్చే ఇబ్బందులనుగురించికూడా చర్చసాగుతుంది.

నాలుగో ప్రణాళికలో సహకార రంగాభివృద్ధి పథకాలకు రూ 212 కోట్లు కేటాయించాలని తలపెట్టారు. నాలుగో ప్రణాళిక ఆఖరిసంవత్సరంలో సహకార సంఘాలు సాగించే వ్యవసాయోత్పత్తుల వ్యాపారం విలువను రూ 850 కోట్లకు పెంపొందించాలని లక్ష్యం నిర్దేశించారు. సహకార సంఘాలు 40 లక్షల టన్నులనరుకును నిలవ చేసేందుకు సౌకర్యాలు సమకూర్చుతూ వాటినికూడా లక్ష్యం నిర్దేశించబడింది. కొత్తగా ఏర్పడే 450 ప్రాథమిక సహకార సంఘాలకూ, యిప్పుడున్న 2400 ప్రాథమిక సంఘాలూ, కేంద్ర మార్కెటింగు సంఘాలకూ ప్రభుత్వం ఆర్థికసహాయం చేస్తుందికూడా. నాలుగో ప్రణాళికాకాలంలో కొత్తగా 88 సహకార చక్కెర ఫ్యాక్టరీలను స్థాపించ తలపెట్టబడింది. చక్కెర ఫ్యాక్టరీలుగాక, తదితర సహకార ప్రాసెసింగు సంస్థల అభివృద్ధికి కేంద్ర పథకాలకింద యా 7 కోట్లు వెచ్చింపతలపెట్టారు.

గత మూడు ప్రణాళికా కాలములోనూ సహకార రంగంలో అభివృద్ధి దేశంలో అన్ని ప్రాంతాలలోనూ సమముగాలేదు. ముఖ్యముగా తూర్పు రాష్ట్రాలు సహకారరంగంలో వెనుకబడివున్నాయి. వీటికి ప్రత్యేక సహాయముచేసే నిమిత్తం తృతీయ ప్రణాళికలో ఒక కోటిరూపాయలు కేటాయించారు. నాలుగో ప్రణాళికలో ఈ మొత్తాన్ని రెట్టింపుచేయ తలపెట్టారు.

—

ప్రాథమిక ఆరోగ్య కేంద్రభవనముల నిర్మాణము

శాసనమండలిలో పంచాయత్ రాజ్ మంత్రి వివరణ

హైదరాబాదు, ఆగస్టు 7

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి గోష్ఠులకాలమందు పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ యమ్. యస్. లక్ష్మీనరసయ్య రెండు, మూడవ ప్రణాళికల కాలములో 180 ప్రాథమిక ఆరోగ్య కేంద్రములు నిర్మింపబడ్డాయని శ్రీ కె. రామచంద్రారెడ్డికి జవాబిచ్చారు. మూడవ ప్రణాళిక అంత్యములో అన్నిఆరోగ్యకేంద్రముల భవనములను నిర్మించుటకు సాధ్యముకాదని మూడవ ప్రణాళికలో కేటాయించబడిన నిధులు నిర్దిష్టకాలములో అన్ని కేంద్రముల భవనములు నిర్మించుటకు కాలంలేదని వీరు తెలిపారు.

కార్మిక శాఖామంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి 1963-64 సంవత్సరములో శ్రీకాకుళంజిల్లాయందు ఇన్సులలో నిర్దిష్టసంఖ్యకంటే అధనముగా ప్రయాణికులను ఎక్కించినందుకు వసూలైన సర్‌చార్జి రు. 55 008 లని 1964-65 లో ఇదేప్రదేశంనుండి రూ 70,758 వసూలైందని శ్రీ కూర్మా చార్యులు అడిగినప్రశ్నకు జవాబిచ్చారు.

—

ఆంధ్ర ప్రదేశ్ అధికార భాష బిల్లు

హైదరాబాదు, ఆగస్టు 7

1965 నవంబరు 15వ తేదీలోగా ప్రణాళికాప్రాయాన్ని సేకరించడానికి గాను 1964వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ అధికారభాషబిల్లు ప్రణాళికాప్రాయం కొరకు ప్రవేశపెట్టబడినది. 1964 డిసెంబరు 7వ తేదీనాటి ఆంధ్ర ప్రదేశ్ అసాధారణ గెజెట్‌లోని నాలుగవ భాగము ఎ లో 1964వ సంవత్సరపు ఎల్. ఎ. బిల్. నం 28గా యీబిల్లు ప్రచురింప బడినది.

ఈబిల్లులో ఆసక్తి కలిగిన వ్యక్తులు గాని సంస్థలుగాని 1965 నవంబర్ 15వ తేదీలోగా స్టేట్ లెజిస్లేచర్ కార్యదర్శికి తమతమ అభిప్రాయాలను పంపించవచ్చును.

చాంద్ర విశ్వావసు సం॥
శ్రావణ శుద్ధ ద్వాదశి పూర్తిమూల రా 11-25 ఉత్తర 7-18 వరకు
పునః రాత్ర 9-17 మొ:11-25వరకు
వైష్ణవ ఏకాదశి
శాలివాహన శకము: 17-5-1887
8-8-1965 ఆదివారము

చాంద్ర విశ్వావసు సం॥
శ్రావణ శుద్ధ ద్వాదశి ఉ 6-34
పూర్వాషాఢ రా 2-27
ఉత్తర 10_14 మొ: 12-2 వరకు
శాలివాహనశకము: 18_5_1887
9_8_1965 సోమవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

8 ఆగస్టు 1965 ఆదివారం

ఆంధ్రప్రదేశ్ మార్కెట్ల బిల్లు

—o—

ఆంధ్రప్రదేశ్ వ్యావసాయిక ఉత్పత్తి, పశుగణానికి సంబంధించిన మార్కెట్ల బిల్లును రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి

మొన్న శాసనసభలో ప్రవేశపెట్టినారు. వ్యావసాయిక ఉత్పత్తి, పశుగణానికి సంబంధించిన మార్కెట్ల బిల్లు కొరకు యీ రంగములో ఆసక్తిగల వారు చాలరోజులనుండి యెదురుచూచుట జరుగుచున్నది. తెలంగాణ ప్రాంతములోని మార్కెట్ కమిటీల అధ్యక్షులతో యేర్పడిన ఆంధ్రప్రదేశ్ మార్కెట్ కమిటీ అధ్యక్షుల సమాఖ్య యీబిల్లును సత్వరముగా ప్రవేశపెట్టవలసినదిగా కొద్దిరోజుల క్రిందట ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది. వ్యవసాయదారులు కష్టపడి పండించిన పంటకు న్యాయమైన ధర గిట్టుబాటు అగునట్లుచేసి మార్కెట్‌లో మధ్యదళారుల దోపిడిని అరికట్టడము ప్రధాన ఉద్దేశ్యముగా గల యీ మార్కెట్ల బిల్లు యీ సమావేశములోనైనా ప్రవేశపెట్టబడడము సంతోషకరమైన సంగతి. ఈ బిల్లు యిదే సమావేశములో చట్టముగా ఆమోదమును పొందగలదో లేదో స్పష్టముగా తెలియదు; మొత్తానికి యీ బిల్లును శాసనసభ చేత సత్వరముగా చట్టముగా రూపొందించవలసిన ఆవశ్యకతను ప్రభుత్వము గుర్తించినదని మేము విశ్వసించుచున్నాము.

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తము 247 వాణిజ్య కేంద్రాలు ఉన్నవని, తెలంగాణ ప్రాంతములో 54 మార్కెట్ కమిటీలు, ఆంధ్ర ప్రాంతములో 55 మార్కెట్ కమిటీలు పనిచేయుచున్నవని వ్యవసాయ శాఖామంత్రి శాసనసభలో మార్కెట్ల బిల్లును ప్రవేశపెట్టుచు తెలిపినారు. నాలుగవ పంచవర్ష ప్రణాళికాకాలములో మొత్తము 247 వాణిజ్య కేంద్రాలలోను మార్కెట్ కమిటీలు యేర్పడగలవని వ్యవసాయశాఖ మంత్రి వెల్లడించినారు. ఇప్పుడు శాసనసభలో ప్రవేశపెట్టబడిన బిల్లు చట్టముగా రూపొందినచో రాష్ట్రములోని మార్కెట్ కమిటీలన్నీ ఒకే చట్టము క్రిందికి రాగలవు. ప్రస్తుతము తెలంగాణ ప్రాంతములోని క్రమబద్ధ మార్కెట్లు వెనుకటి హైదరాబాద్ రాష్ట్రపు వ్యావసాయిక మార్కెటింగ్ చట్టము ప్రకారము పనిచేయుచున్నవి. భారతదేశము మొత్తములో ప్రప్రథమముగా వ్యావసాయిక మార్కెటింగ్ చట్టమును అమలు చేసిన కొద్ది రాష్ట్రాలలో వెనుకటి హైదరాబాద్ రాష్ట్రము ప్రత్యేకముగా పేర్కొనవలసినది; దాదాపు ముప్పది సంవత్సరాల క్రిందటి నుండే తెలంగాణ ప్రాంతములో ముఖ్యమైన వ్యాపార కేంద్రాలయందు వ్యావసాయిక మార్కెట్లుక్రమబద్ధము చేయబడి ప్రశంసాపాత్రముగా పనిచేయుచున్నవి. స్థూలముగా పరిశీలించినప్పుడు వెనుకటి హైదరాబాద్ మార్కెటింగ్ చట్టమువలన రైతుకు యెంతో లాభము కలిగినది; చాలవరకు రైతు ప్రయోజనాలు కాపాడబడినవి.

అయితే మారిన పరిస్థితులకు అనుగుణముగా, ప్రజాస్వామిక వ్యవస్థకు అనువుగా వెనుకటి హైదరాబాద్ చట్టములో కొన్నిమార్పులు రావలసిన అవసరమున్నది. ఈ మార్పులవలన ముప్పది సంవత్సరాల నుండి సువ్యవస్థితమై పనిచేయుచున్న తెలంగాణ మార్కెట్లు ఉక్కిరిబిక్కిరయ్యేడి ప్రమాదము ఉండగూడదు. మరొక అంశము యీ సందర్భములో ప్రత్యేకముగా పేర్కొనవలసియున్నది. మాకు తెలిసినంతవరకు మార్కెట్ కమిటీ, మార్కెటింగ్ శాఖ ఉద్యోగుల విశేషించి మార్కెట్ కమిటీ సూపరింటెండెంట్ల వేతనాలుగాని ఉద్యోగ పరిస్థితులుగాని యేమాత్రము సంతృప్తికరముగా లేవు. మార్కెట్ కమిటీల, మార్కెటింగ్ శాఖ ఉద్యోగుల వేతనాలు సరిగా, సంతృప్తికరముగా లేనంతవరకు రైతుల ప్రయోజనాల రక్షణకొరకు వారినుండి సమర్థవంతమైన కృషిని ఆశించలేము. నూతన చట్టమువలన మార్కెటింగ్ శాఖ, మార్కెట్ కమిటీల ఉద్యోగుల పరిస్థితులు మారడమేకాక అందలి అవకతవకలు గూడా తొలగిపోవలసియుండును. వ్యవసాయశాఖామంత్రి శాసనసభలో తెలిపినట్లు క్రమబద్ధమైన మార్కెట్లు లేనిచో రైతులు మధ్యదళారుల శృంఖలాలనుండి విముక్తిపొందలేరు; క్రమబద్ధమైన మార్కెట్లు సర్వత్రా యేర్పడి అవి సమర్థవంతముగా పనిచేసినప్పుడే రైతుకు న్యాయమైన, లాభప్రదమైన ధరగిట్టుబాటు కాగలదు.

—....

ఇనుము ఖనిజం ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 7

ఈయేడు మే నెలలో 7,869,000 టన్నులు ఇనుముఖనిజం ఉత్పత్తియినట్లు, భారత గనుల శాఖ అందించిన వివరాలబట్టి తెలుస్తున్నది.

దీనితో కలిపి, ఈయేడు జనవరి నుంచి మే నెల వరకు, ఇనుము ఖనిజం ఉత్పత్తి 9,469,000 టన్నులు. గత సంవత్సరం యిదే కాలంలో ఉత్పత్తి కన్న యిది సుమారు 10 వంతులు అధికం.

మే నెలలో, కేంద్ర పాలిత రాష్ట్రమైన గోవాలో, అన్ని రాష్ట్రాలలోకి ఉత్పత్తి అధికంగా వుంది. ఈ రాష్ట్రంలో 59,000 టన్నులు ఉత్పత్తి అయింది. ఒరిస్సా, బిహారు, మైసూరు, మధ్య ప్రదేశ్, వరుసగా తరువాత స్థానాలు ఆక్రమిస్తాయి.

ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఈ మూడు రాష్ట్రాలలోనూ కలిసి 84,000 టన్నులు ఇనుము ఖనిజం ఉత్పత్తి అయింది.

.....

మెక్‌లో పౌర సన్మానం

మెదక్, ఆగస్టు 7

మెదక్‌లో పాలిటెక్నిక్ స్థాపనకు కృషిచేసిన జిల్లా కలెక్టర్ శ్రీ జాకరియా ఖాన్ మరియు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పి. గజపతిరావులకు ఆగస్టు 10 వ తేదీన పౌర సన్మానం జరుపబడుతుంది.

పారిశ్రామిక వివాదం

హైదరాబాదు, ఆగస్టు 7

నెల్లిమర్లలోని నెల్లిమర్ల జ్యూట్ మిల్లు యజమానులకు పనివారలకు మధ్య తలయెత్తిన పారిశ్రామిక వివాదాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదులోని పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు నివేదించింది.

ఢిల్లీ రవాణాశాఖ ఉద్యోగుల ఇండ్లలో దొంగడబ్బు

విదేశీ విద్యుత్ పరికరాల పట్టుబడి

న్యూఢిల్లీ, ఆగస్టు 7

మోటారు వాహనాల డిపార్టుమెంటుకుచెందిన ఎనిమిదిమంది ఇన్‌స్పెక్టర్ల ఇండ్లలో 2,10,000 రూపాయల కరెన్సీనోట్లు, విదేశాలలో తయారైన విద్యుత్‌సామానులు కొన్నివేలు విలువచేసేవి దొరికినట్లుతెలియవచ్చింది.

కేంద్రప్రభుత్వ అవరాధ పరిశోధక శాఖ ఉద్యోగులు వీరిఇండ్లమీద దాడిచేసి, ఈ వస్తువుల పట్టుకొన్నారు. ఈ ఎనిమిదిమంది ఢిల్లీప్రభుత్వ రవాణా శాఖకు చెందినవారు.

ఒక్క ఇన్‌స్పెక్టరు ఇంటిలో నే 58,000 రూపాయల విలువగల వంద రూపాయలనోట్లు. లక్షన్నర రూపాయలకు-5-10 రూపాయలనోట్లు దొరికాయి. మరొక ఇన్‌స్పెక్టరుఇంట్లో ఏడు వేల రూపాయల కరెన్సీనోట్లు దొరికాయి.

ఢిల్లీ రవాణాశాఖ అవినీతికి నిలయమైనదన్న పుకార్లు ఈమధ్య అధికమైనట్లు పరిశోధక శాఖవారికి రిపోర్టులు అందుతున్నాయి.

—

రాష్ట్రాల ముఖ్యమంత్రులతో భారత ప్రధాని చర్చలు

వాలుగవ ప్రణాళిక నిర్మాణ రూపంపై జరిగినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 7

నాల్గవ పంచవర్ష ప్రణాళిక నిర్మాణముపై, భారతప్రధాని ఆరురాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చలు జరిపారు. వలలైదు నిమిషాలపాటు జరిగిన చర్చలకు ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షులు శ్రీ అశోక మెహతాకూడా హాజరయినారు.

నాల్గవప్రణాళిక అంతిమరూపాన్ని నిర్ణయించుటకు ప్రణాళికాసంఘము ఆగస్టు తొమ్మిది, పది తేదీలలో సమావేశము కాబోతున్నది. దీనిదృష్ట్యా, ఆహార విధాన నిర్ణయచర్చలకువచ్చిన రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని చర్చలు జరిపారు.

ఒకసంవత్సరంపాటు, వ్యవసాయాభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చి కృషిచేయాలన్న అభిప్రాయాన్ని ప్రధాని వ్యక్తం చేసినట్లు తెలియవచ్చింది. నాల్గవప్రణాళిక అంతిమరూపాన్ని గూర్చికూడా వీరు ప్రస్తావించినట్లు చెప్పబడుతున్నది.

ముఖ్యమంత్రుల అభిప్రాయాన్ని దృష్టిలో పుచుకొని, ప్రణాళికా సంఘం జాతీయ అభివృద్ధిమండలికి సూచనలు చేస్తుంది. అభివృద్ధిమండలి సమావేశం సెప్టెంబరు 5, 6 తేదీలలో జరుగనున్నది.

ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మదరాసు, రాజస్థాన్, గుజరాత్, పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రులు చర్చలలో పాల్గొన్నారు.

—....

మధ్యప్రదేశ్‌లో వరదల వల్ల అపారనష్టం

భోపాల్, ఆగస్టు 7

కెట్వానది వరదలవలన మధ్యప్రదేశులో 88మంది చనిపోయారు. పైదిశ జిల్లాలోని గ్రామాలలోఉన్న పశుగణములో దాదాపునగం వరకూ వరదల పాలయింది, ఆస్థినష్టం కూడా అధికముగా జరిగింది.

వరదల వలన నష్టపడిన వారికి పరిహారం ఇవ్వాలని మధ్యప్రదేశ్ జనసంఘంవారు ప్రభుత్వాన్నిఅర్థించారు.

ప్రభుత్వం వరద బాధితులకు చేసిన సాయం అందకపూర్వమే వారు విపరీతముగా నష్టపడినారని ప్రజాసోషలిస్టు పార్టీకుడు శ్రీ సి.పి. తివారి అన్నారు.

ప్రభుత్వం వరదబాధితుల సహాయార్థము రెండున్నర లక్షల రూపాయలు మంజూరు చేసింది.

—

తాడేపల్లిగూడెంలో దొంగల ముఠా దౌర్జన్యాలు

హైదరాబాదు, ఆగస్టు 7

పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెంలో దొంగతనంలు కొన్ని గ్యాంగులచే దౌర్జన్య కార్యములు జరుగుతున్నాయని సమాచారము అందినదున సాయుధ పోలీసు దళాలను అచ్చటికి పంపినట్లు ఇక్కడ అందిన వార్తలవల్ల తెలియవచ్చింది.

పోలీసు సూపరింటెండెంటు తాడేపల్లిగూడెంవెళ్ళి విచారణ జరుపుతున్నారు.

గతం వారంలో దొంగతనాలేకాక ఇండిపోట్లు కూడా జరిగాయని, ఒక గృహిణి వగలను మంగళసూత్రంతో సహా దోచుకున్నారని వార్తలందాయి. ఈ గ్యాంగుల దుర్మార్గపు కార్యకలాపాలవల్ల పోలీసువారికి పని పెరిగింది.

ఈ గ్యాంగుకు సంబంధించినవారని తెలిసి 10 మంది స్త్రీలను పోలీసువారు పట్టి నిర్బంధించి విచారిస్తున్నారు.

గుంటూరులో విద్యా వారము

గుంటూరు, ఆగస్టు 7

ఆగస్టు 9 మొదలు 14వ తేదీవరకు గుంటూరు కాలేజీలో అర్థిక రాజకీయ శాస్త్రాలోధన వగైరా అంశాలపయి ఉపన్యాసాలు, ఫిల్ము ప్రదర్శనలు, ప్రదర్శనలు జరుగుతాయి. మద్రాసులోని అమెరికా సమాచార కార్యాలయము వారు ఏర్పాటు చేస్తున్న ఈ విద్యా సప్తాహంలో భారత-అమెరికన్ ప్రముఖులు ఉపన్యసిస్తారు.

ఆంధ్రక్రైస్తవ కళాశాల, హిందూ కాలేజి, ప్రభుత్వ స్త్రీల కళాశాల సెంట్ జోసెఫ్ స్త్రీల బెయినింగ్ కాలేజీలలో జరిగే వివిధ కార్యక్రమాలలో అమెరికా విద్యా విధానము, అమెరికన్ జీవిత విధానం, సంస్కృతి విషయాలను గురించి భారతీయవిద్యార్థులకు పరిచయము చేస్తారు. ఆంధ్రయూనివర్సిటీకాలేజీలో ఆనువర్తనా, ఆర్థిక శాస్త్రం, సహకారం విభాగపు ప్రధానాధికారి ప్రొఫెసరు అగు ఆర్. డి.వి. రమణ భారత ఆర్థిక విషయాల పయి చర్చించటం ఈ కార్యక్రమములోని ఒక విశేషం.

తుంబావద్ద అంతరిక్ష పరిశోధన కృషి

వాషింగ్టన్, ఆగస్టు 7

ఇండియా జాతీయ అంతరిక్ష విజ్ఞాన శాస్త్ర సంఘమూ అమెరికా జాతీయ విమాన అంతరిక్ష విషయాల సంస్థ (నాసా) కలిసి తుంబా (కేరళ)వద్ద వ్యోమ పరిశోధన కార్యక్రమం కొనసాగించనున్నట్లు గురువారమునాడు వాషింగ్టన్‌లో నాసా ప్రకటించింది.

1963 జనవరిలో ఇండియా అణుశక్తి సంఘం, నాసా కలిసి చేసుకొన్న ఒప్పందం ఇప్పుడు పొడిగించబడిందన్న మాట.

ఖగోళ, అయోనావరణ భౌతిక శాస్త్ర, అయస్కాంత క్షేత్రాల పరిశీలనకు తుంబానుంచి రాకెట్లు ప్రయోగిస్తారు.

ఈ ఒప్పందం పరంగా ఇండియా అణుశక్తి సంఘం శాస్త్ర పరికరాలు, ప్రయోగ సౌకర్యాలు కలిగిస్తుంది. ప్రయోగనిర్వహణకు సిబ్బందినిస్తుంది. నాసా పరిశీలన రాకెట్లను రెండు శాస్త్ర పరికరాల సెట్లూ, కెమెరాలు, రాకెట్ నౌకాగ్ర భాగాలు (నోస్ కోన్లూ) పంపుతుంది. నాసా కేంద్రాలలో భారతీయులకుశిక్షణసౌకర్యాలు కలిగిస్తుంది.

బదూరీకా కళాశాలయందు అంతర్భాషా వక్తృత్వ పోటీలు

హైదరాబాద్, ఆగస్టు 7

అంతర్భాషా సంఘమువారి ఆధ్వర్యాన ఆగస్టు 15వ తేదీన సాయంకాలము 4-30గంటలకు కాచిగూడాలో బదూరీకా కళాశాల భవనమునందు అంతర్ కళాశాలల వక్తృత్వ పోటీలు జరుపబడతాయి.

ఒక్కొక్క కళాశాల రెండు బృందములను తెలుగుభాషా వారి ఒకటి, అరవ భాషా వారి ఒకటి పంపప్రార్థితులు. పోటీలకు పేర్లనిచ్చుటకు ఆగస్టు 10వ తేదీ ఆఖరుదినము.

లోకమాన్య తిలక్ వర్ధంతి

పామర్రు, ఆగస్టు 7

భారతి సమితి ఆధ్వర్యమున స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్‌లో లోకమాన్య బాలగంగాధరతిలక్ వర్ధంత్యుత్సవము జరిగింది. శ్రీఅరిగపూడి పూర్ణచంద్రరావుగారు సభకధ్యక్షత వహించారు. శ్రీ ఘట్టి శ్రీరామమూర్తి గారు దైవప్రార్థన చేశారు.

శ్రీయుతులు హెచ్. తిమ్మరుసు, ఘట్టి శ్రీరామమూర్తి కోగంటి దుర్గా మల్లికార్జునరావు, టి.వీరాంజనేయులు గార్లు శ్రీ తిలక్ కావించిన దేశసేవను గూర్చియాడి జోహారు అర్పించారు.

....

శాండూరు ఎయిడెడ్ ప్రయివేటు స్కూళ్ళ ఉపాధ్యాయ సంఘం

శాండూరు, ఆగస్టు 7

"హైదరాబాద్ జిల్లా ఎయిడెడ్ ప్రయివేటు స్కూలు ఉపాధ్యాయుల సంఘము శాండూరు క్రాంతి ప్రథమ వార్షికోత్సవము శాండూరు సిటీ మునిసిపాలిటీ చైర్మన్‌గారైన శ్రీ పెట్టిచంద్రశేఖర్‌గారిచే విజయ విద్యాలయ హైస్కూల్ ఆవరణలో జరుపబడెను.

తెలంగాణా ఎయిడెడ్ ప్రయివేట్ స్కూలు ఉపాధ్యాయ సంఘ కార్యదర్శిగారైన శ్రీ నారాయణ మూర్తి గారు అధ్యక్షత వహించిరి.

పలువురు ఉపాధ్యాయులు ప్రసంగించుతయుగములో సంఘ ప్రాముఖ్యమును దాని ఆవశ్యకతను గూర్చి ఉపన్యసించిరి.

అధ్యాపక వినిమయ కార్యక్రమ బహుళ ప్రయోజనాలు

స్త్రీల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదేవి వివరణ

హైదరాబాదు ఆగస్టు 7

విదేశాలలో విద్యా రంగాలలో వస్తున్న పరిణామాల మార్పులను భారతీయ విశ్వవిద్యాలయాలు గమనించాలని హైదరాబాదు స్త్రీల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీపతి శ్రీదేవి చెప్పింది.

ఇందుకు ఒక మార్గం విదేశాలతో అధ్యాపక వినిమయ కార్యక్రమాన్ని అమలు జరపటం ద్వారా భారతీయ విద్యావిధానానికి అనుగుణంగా ఆదేశాల విద్యా పద్ధతులను అన్వయించుకోవటం అని డాక్టర్ శ్రీదేవి చెప్పింది.

ఇండియా వంటిదేశానికి ఉన్నత విద్యాధ్యయనానికి హెచ్చుమందిని విదేశాలకు పంపటం సాధ్యం కాదు. కాబట్టి విశేషానుభవం గల విదేశీ అధ్యాపకులనే ఇండియాకు పిలిపించి వారి సేవలను హెచ్చుమంది భారత విద్యార్థులకు అందుబాటులో ఉండేట్లు చేయటం తద్వారా విద్యా రంగంలో అధునిక పద్ధతులను ఇండియాలో ప్రవేశపెట్టటం ఉచితంగా ఉంటుందని డాక్టరు శ్రీదేవి భావిస్తున్నది.

దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధ విద్యావేత్తలలో ఒకరగుడాక్టరు శ్రీదేవి ఉపాధ్యాయ వినిమయ కార్యక్రమం క్రింద ఇటీవల అమెరికా పర్యటించి వచ్చింది.

ఈ కార్యక్రమం "ముఖ్యంగా విద్యాలోధనా పద్ధతులు స్త్రీల కళాశాల నిర్వహణ విధానాలు తెలుసుకోటానికి బాగా ఉపకరించిం" దని డాక్టరు శ్రీదేవి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పింది.

డాక్టరు శ్రీదేవి అమెరికాలోరాష్ట్రాలలోపర్యటించి అనేక కాలేజీలలో ఉపన్యాసాలిచ్చింది అక్కడియువజనులు ఇండియాపట్ల చూపుతున్న ఆసక్తి ఆమెకు కుతూహలం కలిగించింది. భారతీయ వ్యవహారాల పట్ల అమెరికనులు చూపుతున్న ఇతోధిక శ్రద్ధాసక్తులకు ఇది నిదర్శనం అన్నదామె.

శాసనమండలి ఆగస్టు 14వతేదీకి వాయిదా

హైదరాబాదు, ఆగస్టు 7

ఆంధ్రప్రదేశు శాసనమండలి వారు నిన్నటిదినము ఈ క్రింద పేర్కొనిన ఆరు బిల్లులను ఆమోదించారు. వీనిని శాసనసభ వారుతుదకే ఆమోదించరు.

వీనిని న్యాయశాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రతిపాదించరు, ఇవి:-1ఆంధ్రప్రదేశులోనిపట్టణాలకు ఆస్తిపై సర్‌చార్జి వసూలు సవరణబిల్లు 2హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనుసవరణబిల్లు 3ఆంధ్రప్రదేశ్ గ్రామీణ కోర్టుల (అధికారమునకు లోబడియుండు ప్రాంతవిస్తరణ)బిల్లు 4ఆంధ్రప్రదేశు న్యాయవాదుల సవరణబిల్లు 5ఆంధ్రప్రదేశు ఇన్సాల్వెన్సీ (విస్తరణ సవరణ)బిల్లు.

ఆంధ్రప్రదేశు (ఆంధ్రప్రాంతము) లోని ఎస్టేట్లను రద్దు చేయడము లేక రైతు వారీలుగా మార్చడము నకు సంబంధించిన సవరణబిల్లును రెవిన్యూ శాఖామంత్రి శ్రీ. యస్ రామచంద్రారెడ్డి ప్రతిపాదించరు.

ఈ బిల్లు లన్నింటిని ఆమోదించిన తర్వాతసమావేశము:దలి ఆగస్టు 14వ తేదీకి వాయిదా పడింది.

—

శ్రీ జాస్తి వెంకటనరసయ్యగారి జన్మదినోత్సవం

గుడివాడ, ఆగస్టు 7

మొన్న సాయంత్రం మూడు గంటలకు కాలేజ్ హైస్కూలులో పామర్రు భారతీయ సన్మాన సంఘాధ్యక్షుడైన శ్రీ జాస్తి వెంకటనరసయ్యగారి 56వ జన్మదినోత్సవం జరిగింది.

డా॥ శ్రీ అడ్డుమిల్లి నారాయణ రావుగారు సభకధ్యక్షత వహించారు. శ్రీ సి. హెచ్. జగన్నాథ గుప్తగారు ప్రార్థన పద్యములను చదివారు.

అధ్యక్షులు శ్రీ వెంకట నరసయ్యగారి దేశసేవను భాషాసేవను కొనియాడారు. శ్రీయుతులు బందారు తమ్మయ్య, శ్రీరాం వీరబ్రహ్మకవి, పసుగు తమ్మిరాజు, కా॥ శివరామరెడ్డి, చిరావూరు నాగభూషణాచార్యులు, షేక్ అలీ, చలపాని లక్ష్మీనారాయణ వర్మ, కోడూరి శ్రీరాములు గార్లు పంపిన గద్య పద్యసందేశములను శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునరావుగారు చదివారు.

అమెరికా అధ్యక్షునికి ఎన్ ప్రుమా శాంతి సందేశం

విఫలమయ్యే సూచనలున్నట్లు అధికార వర్గాల భావన

వాషింగ్టన్, ఆగస్టు 7

ఘనాఅధ్యక్షులు క్వామేఎన్ ప్రుమా పంపిన సందేశంలో శాంతి సాధనకు తగిన అవకాశాలున్నట్లు అమెరికా ప్రభుత్వం భావించటం లేదని అధికార వర్గాలవారన్నారు.

వియత్‌నాంలో సత్వరం శాంతి నెలకొనటానికి తగిన సూచనలు ఆ సందేశములో ఉన్నాయని భావించుటకు అంత ఆస్కారం లేదని వీరన్నారు.

సందేశంలో ఏమున్నా, అది ఘనా అధ్యక్షుని వద్ద నుండి వచ్చిందే గాని, ఉత్తర వియత్‌నాం రాజధాని నుండి రాలేదు గదా అని అమెరికా అధికారులు అంటున్నారు. శాంతి సంప్రదింపులకు అమెరికా పూనుకొనుటకు తగిన సూచనలను హోచీమిన్ అంగీకరించినట్లు తెలిపే అంశం ఏదీ ఎన్ ప్రుమా సందేశంలో లేదంటున్నారు.

ఘనా విదేశాంగ మంత్రి అమెరికా అధ్యక్షునితో పది హేనునిమిషాలపాటు మాత్రిమేసంప్రదించారంటే, అమెరికా అధ్యక్షులు ఘనా శాంతి ప్రతిపాదివర్గానికి సహాయపడి విలువ నిస్తున్నారో విదిత మౌతున్నదని అభిజ్ఞులు అంటున్నారు.

కార్పొరేషన్ స్థాయీ సంఘం చైర్మన్ ఎన్నిక

హైదరాబాద్, ఆగస్టు 7

ప్రతిపక్ష బృందమైన సమైక్య పౌర సంఘమునకు ఒక ప్రముఖుడుగా ఉండిన శ్రీ అగ్గిలివన్ ప్రసాద్ సైదాల్ నిన్నటిదినము హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీసంఘమునకు చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

చైర్మన్ పదవినుండి విరమించుకోబోతున్న శ్రీ రామారావ్ డోకే అధ్యక్షతన స్థాయీసంఘ సమావేశమైనప్పుడు ఉపమేయర్ శ్రీ వెంకయ్య స్థాయీ సంఘము చైర్మన్ పదవికి శ్రీ అగ్గిలివన్ ప్రసాద్ సైదాల్ పేరును ప్రతిపాదించగా శ్రీ జి. విఠల్ రావు బలపరచారు. తదుపరి ఏకగ్రీవముగా ఆ ప్రతిపాదన ఆమోదింపబడెను.

16 మంది సభ్యులుగల ఈ స్థాయీ సంఘములో 8 మంది పాతసభ్యులు ఉన్నారు. మిగతా 8 మంది కొత్తగా ఎన్నుకోబడ్డారు. .....

రామరాజుతో మైసూరు మహారాష్ట్ర ముఖ్యమంత్రుల సమాలోచనలు

కలకత్తా, ఆగస్టు 7

మహారాష్ట్ర ముఖ్యమంత్రి, శ్రీ వి. పి. నాయక్, మయిసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రామరాజుతో సంప్రదింపులు జరిపారు. గోవా సమస్య చర్చించబడి వుండవచ్చని అభిజ్ఞ వర్గాలవారు అంటున్నారు.

విశ్వహిందూ పరిషత్తు హైద్రాబాద్ శాఖ

కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్, ఆగస్టు 7

గత శనివారం లేగపేటలో జరిగిన విశ్వహిందూ పరిషత్ సమావేశములో రాజా ఎ. రామచంద్రారెడ్డి అధ్యక్షులుగా ఎన్నికయినారు. కె. వి. రంగాచార్యులు డా॥ రామ్‌నిరంజన్ పాండే కృష్ణదత్, ఎం. సు బ్రహ్మణ్య శర్మ జాలూరి విశ్వేశలింగం గుప్త, శ్రీమతి ఎ. ఫ్మి రెడ్డి ఉపాధ్యక్షులుగాను టి. లింగమూర్తి కార్యదర్శిగాను టి. కె. శ్యాము కోశాధికారిగా కె. నాగరాజ్ సంయుక్త కార్

గోలకొండ పత్రిక వ్యాసానుబంధం

8—8—1965 ఆదివారము

కొత్తసాధనాలను కనుగొనే వారిని ప్రోత్సహించడానికి ప్రత్యేక సంస్థ

వైజ్ఞానిక, సాంకేతిక, పారిశ్రామిక రంగాలలో కొంగ్రొత్త పద్ధతులను, ప్రక్రియలనూ కనుగొనడానికి శాస్త్రవేత్తలను, సాంకేతిక శాస్త్రజ్ఞులనూ, వృత్తిపనివారినీ ప్రోత్సహించి, విజయాలను సాధించిన వారికి పారితోషికాలు యివ్వడానికి భారతప్రభుత్వం ఐదేళ్ళ క్రిందట ఒక ప్రత్యేకబోర్డును ఏర్పాటు చేసింది. వ్యక్తిగతంగానూగాని, యితరులతో కలిసిగాని, లేక సంస్థలతరఫున గాని పరిశోధనలుజరిపి, కొంగ్రొత్త విషయాలను కనుగొనడానికి వారిని ప్రోత్సహించడానికి ఆర్థికసహాయాన్నికూడ ఈబోర్డు యిస్తుంది. ఇప్పుడు యీ సంస్థ తనకార్యకలాపాలను యితరరంగాలకుకూడ విస్తరింపచేయనున్నది.

అవసరాన్నిబట్టి ప్రాంతీయశాఖాలయాలను నెలకొల్పడానికి ఈసంస్థ నిర్ణయించింది. ఈ సంస్థ చేయనున్న సహాయం వివరాలను తెలపడానికి విద్యాసంస్థలు, పరిశ్రమలు, పరిశోధనసంస్థల సహాయాన్ని కోరింది. పరిశోధకులు, కరితరులూ కనుగొన్న కొత్త విషయాలు ప్రజాసామాన్యానికి వుపయోగకరమా లేక పరిశ్రమలకు వుపయోగకరమా అన్నవిషయాన్ని నిర్ణయించడానికి వివిధరంగాలలో ప్రవీణులైనవారితో ఒక సంఘాన్ని ఈసంస్థ నెలకొల్పింది. ఆయాసంస్థల అవసరాలు, సమస్యలనుగురించి యీ బోర్డు సర్వేజరుపుతుంది. ప్రవీణుల సంఘం నిర్ణయించినతర్వాతనే యీ సంస్థ ఆర్థికసహాయంచేస్తుంది. ఈ సంస్థ ప్రధానకార్యాలయం న్యూఢిల్లీలోని పూసారోడ్డులో 22వ నెంబరు భవనములోవుంది.

యంత్రపరిశ్రమలు

పరిశ్రమలకు అవసరమైన యంత్రాలను తయారుచేయడం స్వయంపోషకమైన అర్థవ్యవస్థకు పెంపొందించడానికి అతిముఖ్యం. కొంతకాలం క్రితంవరకూ దేశంలో యంత్రాలను వుత్పత్తి చేసేపరిశ్రమలు ఎక్కువలేవు. ఇంజనీరింగు వర్క్షాపులలో మరమ్మతులు, సంరక్షణ కలాపాలుమాత్రం జరుగుతూవుంటాయి. వ్యవస్థీకృతమైన ఇంజనీరింగు యిత్రాల ఉత్పత్తి దేశములో యిటీవలే ప్రారంభమైనది.

ఈ పరిశ్రమను ఒక దశాబ్దములోనే ఎంతోఅభివృద్ధిని సాధించింది. 1961లో 200కోట్ల రూపాయల విలువగల యంత్రాలు తయారయినాయి. ఉత్పత్తి అయిన యంత్రాల విలువ 1962లో రు. 250 కోట్లు 1963 లో రు. 300కోట్లకూ పెరిగింది. అయినప్పటికీ యీ యంత్రాలు చాలడంలేదు. ఇప్పటికీ పాలుకు 800కోట్ల రూపాయలవిలువగల యంత్రాలను విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నాం. పరిశ్రమలు పెరిగినకొద్దీ. యంత్రాల అవసరంకూడ పెరుగనున్నందున, ఇంజనీరింగు యంత్రాలఉత్పత్తిని శరవేగముతో అభివృద్ధిచేయ టానికి విమిత్తం, ఉదారమైన లైసెన్సింగు పద్ధతిని అమలులో పెట్టారు. నిర్ణీత గడువు దాటినతర్వాతకూడ లైసెన్సింగ్ పథకాలను అమలు జరపనిపక్షంలో దాటివిడిగుమతి చేస్తున్నారు భారీయంత్రాలనూ విడిభాగాలనూ, ముడిసరుకులనూ దిగుమతిచేసుకోడానికి యంత్రోత్పత్తిపరిశ్రమకు విదేశమారకద్రవ్యం కేటాయించడంలో అత్యధిక ప్రాధాన్యము యిచ్చారు. విదేశస్థిర సహకారాన్ని తీసుకునే విషయంతోకూడ విధానాన్ని సడలించారు. విదేశాలలోని పరిశోధనా ఫలితాలనూ, అభివృద్ధికృషిఫలితాలను మనం వినియోగించుకోడానికిగాను భారతీయ కంపెనీల పెట్టుబడులలో విదేశకంపెనీలకు సమభాగాలు యివ్వడం జరుగుతున్నది.

తేయాకు ప్రాసెసింగు

తేయాకును ప్రాసెసింగు చేయడానికి అవసరమైన యంత్రపరికరాల విషయంలో మనదేశం స్వయంసమృద్ధిని సాధించింది. ఈ ప్రాసెసింగు యంత్రాలను వుత్పత్తిచేయడానికి పదియూవున్నాయి. 1964లో 180 లక్షల రూపాయలవిలువగల డిల్లింగు పరికరాలు ఉత్పత్తిఅయాయి. వీటిఉత్పత్తిని పెంపొందించడానికి అనేక కొత్త పథకాలను అమలు జరుపుతున్నారు. ప్రస్తుత ప్రణాళికాంతానికి పాలుకు. 462 లక్షల విలువగల పరికరాలను వుత్పత్తిచేయగల సామర్థ్యం ఏర్పడుతుంది. బొగ్గుగనుల త్వరకం, రాళ్ళ త్వరకం, మంచినీటిబావుల త్రివ్వకాలకు అవసరమైన పరికరాలు ఉత్పత్తి చేస్తారు. అత్యున్నత ప్రాంతాలలో కొండలను తవ్వడానికి పెట్రోలుతో పరిచేసేయంత్రాలను వాడుక చేస్తున్నారు.

పశ్చిమగనుల త్రవ్వకం పరికరాలను వుత్పత్తిచేయడానికి ప్రస్తుతము నాలుగుయూనిట్లు పనిచేస్తున్నాయి.

తార

రావణునికన్న అనేక రెట్లు అధిక బలాఢ్యుడైన వాలి భార్య తార. ఈమె జంతులక్షణములు కలదే అయినప్పటికీ వారిలో రూపవతిగానే భావించబడినది. మంచితెలివితేటలు, సూక్ష్మబుద్ధిగల స్త్రీ అంటారు.

ఒక పర్యాయము తన ప్రియ భర్త వాలి మరియొకరితో పోరాటములో ప్రాణములు కోల్పోయినాడన్న ఘోర విషాద వార్త విని దుఃఖించిన వాళ్ళ ఆచారం ప్రకారము భర్త పోయిన వెనుక తన మరిది అయిన సుగ్రీవునితో అతనికి భార్యవలెనే నివసించుతూ ఉంది.

ఇంతలోనే చనిపోయినాడని తాను అనుకున్న తన ప్రియ భర్త కొన్నాళ్ళకు ఎలాగో ప్రాణాలతో బయటపడి తప్పించుకు పారిపోయి వచ్చేశాడు. తన భర్తను కనులార చూచి ఎంతో పరవశురాలై ఆనంద బాష్పములు కారుస్తూ, ఎన్నడూ సుగ్రీవుని ఎరుగని దానివలె తన భర్త వాలియే అంటూ భక్తి శ్రద్ధలతో వాలికి శుశ్రూషలుచేస్తూ, అనేక విధాల భర్తను సంతోషపెట్టి తిరిగి వాలిభార్యగానే జీవించగల్గింది.

ఆనాటి నుండి సుగ్రీవుని మరల కన్నెత్తి అయినా చూడక, పతివ్రత లక్షణములుగలదై మర్యాదతో మెలగిందట. ఈమె మహా ఇల్లాలని లోకం అంతా చాటి చెప్తారు.

కామిని: ఏమో, అబ్బా! తార కథ ఏమీ బాగా లేదు. ఏమి మహాగొప్పవని చేసిందని? హాయిగా భర్త దగ్గర లేనన్నాళ్లూ, మరిది సుగ్రీవునితో కాపురము చేసింది. మరల భర్త రాగానే చావతంతాడని భయపడి వచ్చి చేరింది అమాయకురాలిలాగ అవునా?

కౌముది: అలా అనకు కామినీ, వాళ్ళ తల్లూ వారి ఆదారము ప్రకారం అలా చేసిందేగాని చెడ్డది కాదు. అంటే, వాళ్ళలో స్త్రీ ఎప్పుడూ ఒక్క పురుషుని పోషణలోనే ఉండాలిగానిఒంటరిగా ఉండరాదు అని అర్థము. తిరిగి తను వివాహమాడిన భర్త రాగానే మనసు ఏమాత్రమూ చెదరనీయక చిన్నవాడైన సుగ్రీవుని దగ్గరనే ఉంటానని పట్టుబట్టక, మనస్ఫూర్తిగా తిరిగి వాలి దగ్గరకు వచ్చేసింది.

అదే శీలము, గొప్పతనము. అయితే, ఇంకా వింటావా?

కామిని: ఊఁ, ఇంకా రెండు, మూడు కథలు వినిపించు అప్పుడు ఇంటికి వెళ్ళుతాను, మళ్ళీ రేపు కూడా వినిపిస్తావా? వస్తాను.

కౌముది: మరి వినిపించకపోతే ఊరుకుంటావా?

సీత

మహాఇల్లాలు సీతమ్మతల్లి చరిత్ర తెలియని వారుండరు. పంచరత్నములలో మహాదొడ్డ రత్నమైన వైదేహిని అనేక సంస్కృత సద్గ్రంథములలోకవులు అమోఘ స్థానాన్నిచ్చి దివ్యమైన శబ్దములతో వర్ణించారు.

సీతమ్మ దుఃఖకరమైనజీవితము. అనేక విపత్తులలో మునిగి కూడా ఆమెకుగల అవర్ణనీయమైన ఓర్పు సహనము మనోనిబ్బరము, శీలము మొదలైనవి బోధనీయములు.

కష్టములను ధైర్యముతో నెదుర్కొని, శాంతమవలంబించి, స్త్రీకి కులమర్యాద, గౌరవమే, ఉన్నత శిఖరములవంటి సులక్షణములని, భోగములు వదలి, భర్త వెంట నీడవలె నడిచి ఒక్క నిట్టూర్పుఅయినా రానీయక, భర్తనే ప్రాణముగా నెంచి, స్త్రీధర్మానికిమరింత వన్నె తెచ్చిన ఆదర్శశిఖామణి భారత స్త్రీ సీత కాదూ?

శ్రీమతి వంగల వాణీబాయి

అడవులలో గురువన్నులతో, పర్ణశాలల్లో, చెట్టు నీడల్లో, భర్త ప్రక్కని ఎంత ఆనందముతో దినములు గడిపింది? ఆ సీతమ్మతల్లి!

ఆ సీతమతల్లిని ఎన్ని ఇక్కట్టుల పాలు చేసినాడు ఆ విధాత!

రాక్షసుడైన క్రూర రావణుని చేతిలోబడి, దారితెన్ను తెలియక పతివియోగంతో శోకించి, రేయింబవళ్ళు ఆ అశోకవనంలో, కంటికి కునుకుగాని, నీరు ఆహారములుగాని లేక, అన్నీ త్యజించి, ప్రవాహముగా అశ్రుధారను కారుస్తూ, నిరంతర రామనామం సల్పుచూ, తన పవిత్రత, నిశ్చల భక్తియే తన భర్త, ఆ శ్రీరామచంద్రుని తన సమక్షమునకు తీగలవని గట్టి నమ్మకముతో సహించి ఉన్నది.

స్వతహాగా శ్రీమహాలక్ష్మి ఆదిలక్ష్మి అవతారమే అయిన జానకమ్మకు కావలెనంటే ఏపని జరుగదు? శ్రీమహావిష్ణువు, మహాలక్ష్మి మానవ రూపములుదాల్చిన శ్రీరాముడు, సీతయేగదా! మానుషజన్మమెత్తి ఎన్నెన్ని పడలేనిబాధలు పడుతున్నారు? ఎవరి కర్మ వారు అనుభవించితీరక తప్పదు గదా, ఎంతవారికైనా?

అపరిమిత కష్టములనెట్లుఓర్చుతో ఎదుర్కొని సహించవలెనో, వారే అనుభవించి మనకు త్రోవ చూపిన మహానుభావులు ఆ సీతారాములు.

హనుమద్, సుగ్రీవుల సహాయమున వారధికట్టి, దుష్టరావణుని హతమార్చి జానకి దేవిని చెంతనుండి విముక్తురాలుగాచేసి అయోధ్యానగరంలో సంతోషమున రాజ్య పరిపాలనచేస్తూ లోకమేలుతూ వుంటే దైవము (విధి) అంతటితో ఓర్వక మరింత బాధలదెచ్చి పడరాని వినలేని అపవాదులు, నిందలు, ఆరోపణలు వీరిపై దెచ్చి మరల ఆమహా పతివ్రత సీతను అష్టకష్టాలకుపాలు చేసి వియోగ మనుభవించునట్లు చేసెనే. ఆటువంటి సీతమ్మతల్లికే తప్పలేదే-కష్టాలు, ఏడుపులూ.

ఆ మహా సాధ్వీలలామ గర్భవతిగా నున్నప్పుడు నిర్దాక్షిణ్యముతో ఆ రాముడే అడవులలో తన ప్రియపత్నిని వదలిరమ్మని తమ్ముని ఆజ్ఞాపించినాడు. ఇది ఏమి విపరీతము!

అప్పటికీ రాముని మీద రవ్వంత అయినా కోపముగాని, ఒక్క దూషణ వాక్కు గాని ఆమె నోటి నుండి వెడలినవా? తన ప్రాణనాథుడు ఆ శ్రీరామ చంద్రుడు ఎలా ఆజ్ఞాపిస్తే, అలాగే అనుభవిస్తానన్నదే!

అడవి మధ్య వదలి వస్తున్న తన మరది లక్ష్మణునితో భర్తకు సందేశం పంపుతూ తన హృదయేశ్వరుడైన రామచంద్రుని ధ్యానములతోనే, కష్టములతట్టుకుంటూ, కడసారి ప్రాణములు విడుతుననీ, రాముని హృదయసీమయందు పవిత్ర స్థానమునిచ్చి, సీతను మరువక తలుస్తూ వుండమని కోరుతూ కబురంపినది.

ఇంతకన్న మించి భారత నారి ధర్మమేమని చెప్పగలము? రామనామమే ఆధారముగా చేసుకొని బాధలనోర్చిన ధర్మపత్ని సీతకదూ?

అదేమిటి? కామిని, ఏడుస్తున్నావా? చూశావామరి.... అప్పుడు భాగ్యవశాత్తూ వాల్మీకి ఋషి కనుపించి తన ఆశ్రమానికితీసుకుపోయి సీతమ్మను ఒక కన్న కూతురి మాదిరిగా చూచుకుంటూఉన్నాడు. మరికొన్నాళ్ళకు ఇద్దరు శిశు రత్నములు లవ, కుశ అనేవారు ఉదయించారు.

సీత వాల్మీకి ఆశ్రమంలో ఋషి కన్యల జీవనమే అవలంబించి, తగిన ఆశ్రమ సేవలు నల్పుతూ పుత్రులు దినదినాభివృద్ధి పొంద తగిన విద్యలు నేర్పుతూ, అస్త్ర ప్రయోగమందు కూడా ప్రవీణులను చేస్తూ తన నిజస్థితిని ఆ బిడ్డలకు తెలవకయే కాలం గడుపుతూనుండెను.

ఇంతలోనే అయోధ్యానగరంలో అశ్వమేధయాగము, భార్య సీత యొక్క స్వర్ణ విగ్రహమును ప్రక్కనబెట్టకొని జరిపించుతున్నారన్న వార్త వినవచ్చింది. బాలకులైన లవ కుశులను- గురువుంగవులు వాల్మీకి మహర్షి ద్వారా నేర్పబడ్డ రామాయణచరిత్రను పాటగా సాంతము వినిపించి రమ్మని అయోధ్యకు పంపింది. ఈ చిరుబాలకులిద్దరూ ఎంతో నైపుణ్యంతో రామాయణ గాథను వాల్మీకిచెప్పిన ప్రకారము మాధుర్యముగా రాముని హృదయము కరుగునట్లు పాడి వినిపించి ఆ పైన రాముడు వదలిన అశ్వమును పట్టి బంధించి ఈ పసి బాలకులు మాత ద్వారా నేర్పబడ్డ విలు విద్య ప్రారంభించి రాముని సైన్యముతో నిర్భయముగా పోరాడి, అందరను ఓడించి ఆశ్చర్యమును కలుగజేసిరి.

వెనుక సీతా మహాలక్ష్మి మహారాజు శ్రీరామ చంద్రుని సమక్షమునకు బోయి, ఈ చతుర బాలకులు రామచంద్రుని పుత్రులేనని అప్పగించి— ఇంనూ శ్రీరామచంద్రుడు తనను పరీక్షింపగోరగా, ఓర్వజాలక ఆ మహాతల్లి, తన కన్న తల్లి భూమాతనుప్రార్థించెను. భూమి కంపించి ఘోరమైన శబ్దముతో పట పటామని తెరచుకొనెను. పతివ్రతామతల్లి, పుణ్యవతి సీత భర్తకు తుది నమస్కారములనర్పించి భూగర్భము జొచ్చెను.

ఆ సాధ్వీలలామ ఏమిసుఖములనుభవించింది? పాపం అన్నీకష్టాలే. కామినీ, కౌముదీ ఇరువురూ కళ్లు తుడుచుకుంటూ, హా సీతా ఎన్ని కష్టాలనుభవించావమ్మా అంటారు"

కామిని: నీవు ఎంత చక్కగా చెప్తావు! ఏదో ఒక సినిమా చూచివచ్చినట్లుంది.

సత్యస్వరూపం

అది విరాట్స్వరూపమ్ము
అది స్వరాట్ స్వరూపమ్ము
అదే నిత్యసత్యమ్ము
అదే సత్య నిత్యమ్ము
అదే నీరు అదే నిప్పు
నీటిలోన నిప్పున్నది
నిప్పులోన నీరున్నది
హేమ్మతగ్గులకు లోబడి
జయము అపజయమ్ములుండు
అజేయమై అమేయమై
అనాదియై అనంత శక్తియుక్తమైన-దాని కపజయమ్ము
నాశించుటె భ్రాంతిమదము

గ్రీష్మాతపాని కడలదు
వర్షాగమ మాశింపదు
హర్షోత్కర్షమె నిలచును
హేమంతంబేల బేల!
మురికి వానలకు విసిగి
అరుణ దర్శనార్థమై
అలమటించ బోదెపుడును
అలరును ఆనందముతో—
నిశ్వాశ్వశాల జాల
మారూపము నాశయించు

అంగ బలము
రంగ బలము
సొంగ బలము లేమైనా
భంగపఱచలేవు దాని
లొంగదీయలేవు దానిని

ఉదయాస్తమయాలన్నవి
ఊర్పు విడుచు నీకున్నవి
అరుణుని కస్తంగత్వము
ఆపాదించకు అజ్ఞుడ!
అరుణునికే లేని ఆ
అస్తంగత దోషమ్మును
అరుణునకే అరుణుడైన
అవ్విరాట్స్వరూపునకు
ఆరోపించగ చూడకు
ఆలోచించకు అజ్ఞుడ!

అసలు బ్రహ్మానందమె నందిగ
దాని యింటి పంచలోన
బంధై తలవంచి నిలుచు
పరమాత్మయె పెరటిలోన
పడిగాపులు పడివుండును
సంత పరకులైన సం-
జీవాత్మల ఉనికెక్కడ?
మనికెక్కడ?

అది విరాట్స్వరూపమ్ము
అది స్వరాట్ స్వరూపమ్ము
అజేయమై అమేయమై
అనాదియై అనంతశక్తి యుక్తమైన-దాని కపజయమ్ము
నాశించుటె భ్రాంతి మదము,

(ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం సౌజన్యంతో)

వాఙ్మయ మహోధ్యక్ష
—శ్రీ వడ్లముడి గోపాలకృష్ణయ్య

దైవము (విధి) అంతటితో ఓర్వక మరింత బాధలదెచ్చి పడరాని వినలేని అపవాదులు, నిందలు, ఆరోపణలు వీరిపై దెచ్చి మరల ఆమహా పతివ్రత సీతను అష్టకష్టాలకుపాలు చేసి వియోగ మనుభవించునట్లు చేసెనే. ఆటువంటి సీతమ్మతల్లికే తప్పలేదే-కష్టాలు, ఏడుపులూ.

ఆ మహా సాధ్వీలలామ గర్భవతిగా నున్నప్పుడు నిర్దాక్షిణ్యముతో ఆ రాముడే అడవులలో తన ప్రియపత్నిని వదలిరమ్మని తమ్ముని ఆజ్ఞాపించినాడు. ఇది ఏమి విపరీతము!

అప్పటికీ రాముని మీద రవ్వంత అయినా కోపముగాని, ఒక్క దూషణ వాక్కు గాని ఆమె నోటి నుండి వెడలినవా? తన ప్రాణనాథుడు ఆ శ్రీరామ చంద్రుడు ఎలా ఆజ్ఞాపిస్తే, అలాగే అనుభవిస్తానన్నదే!

అడవి మధ్య వదలి వస్తున్న తన మరది లక్ష్మణునితో భర్తకు సందేశం పంపుతూ తన హృదయేశ్వరుడైన రామచంద్రుని ధ్యానములతోనే, కష్టములతట్టుకుంటూ, కడసారి ప్రాణములు విడుతుననీ, రాముని హృదయసీమయందు పవిత్ర స్థానమునిచ్చి, సీతను మరువక తలుస్తూ వుండమని కోరుతూ కబురంపినది.

ఇంతకన్న మించి భారత నారి ధర్మమేమని చెప్పగలము? రామనామమే ఆధారముగా చేసుకొని బాధలనోర్చిన ధర్మపత్ని సీతకదూ?

అదేమిటి? కామిని, ఏడుస్తున్నావా? చూశావామరి.... అప్పుడు భాగ్యవశాత్తూ వాల్మీకి ఋషి కనుపించి తన ఆశ్రమానికితీసుకుపోయి సీతమ్మను ఒక కన్న కూతురి మాదిరిగా చూచుకుంటూఉన్నాడు. మరికొన్నాళ్ళకు ఇద్దరు శిశు రత్నములు లవ, కుశ అనేవారు ఉదయించారు.

సీత వాల్మీకి ఆశ్రమంలో ఋషి కన్యల జీవనమే అవలంబించి, తగిన ఆశ్రమ సేవలు నల్పుతూ పుత్రులు దినదినాభివృద్ధి పొంద తగిన విద్యలు నేర్పుతూ, అస్త్ర ప్రయోగమందు కూడా ప్రవీణులను చేస్తూ తన నిజస్థితిని ఆ బిడ్డలకు తెలవకయే కాలం గడుపుతూనుండెను.

ఇంతలోనే అయోధ్యానగరంలో అశ్వమేధయాగము, భార్య సీత యొక్క స్వర్ణ విగ్రహమును ప్రక్కనబెట్టకొని జరిపించుతున్నారన్న వార్త వినవచ్చింది. బాలకులైన లవ కుశులను- గురువుంగవులు వాల్మీకి మహర్షి ద్వారా నేర్పబడ్డ రామాయణచరిత్రను పాటగా సాంతము వినిపించి రమ్మని అయోధ్యకు పంపింది. ఈ చిరుబాలకులిద్దరూ ఎంతో నైపుణ్యంతో రామాయణ గాథను వాల్మీకిచెప్పిన ప్రకారము మాధుర్యముగా రాముని హృదయము కరుగునట్లు పాడి వినిపించి ఆ పైన రాముడు వదలిన అశ్వమును పట్టి బంధించి ఈ పసి బాలకులు మాత ద్వారా నేర్పబడ్డ విలు విద్య ప్రారంభించి రాముని సైన్యముతో నిర్భయముగా పోరాడి, అందరను ఓడించి ఆశ్చర్యమును కలుగజేసిరి.

వెనుక సీతా మహాలక్ష్మి మహారాజు శ్రీరామ చంద్రుని సమక్షమునకు బోయి, ఈ చతుర బాలకులు రామచంద్రుని పుత్రులేనని అప్పగించి— ఇంనూ శ్రీరామచంద్రుడు తనను పరీక్షింపగోరగా, ఓర్వజాలక ఆ మహాతల్లి, తన కన్న తల్లి భూమాతనుప్రార్థించెను. భూమి కంపించి ఘోరమైన శబ్దముతో పట పటామని తెరచుకొనెను. పతివ్రతామతల్లి, పుణ్యవతి సీత భర్తకు తుది నమస్కారములనర్పించి భూగర్భము జొచ్చెను.

ఆ సాధ్వీలలామ ఏమిసుఖములనుభవించింది? పాపం అన్నీకష్టాలే. కామినీ, కౌముదీ ఇరువురూ కళ్లు తుడుచుకుంటూ, హా సీతా ఎన్ని కష్టాలనుభవించావమ్మా అంటారు"

కామిని: నీవు ఎంత చక్కగా చెప్తావు! ఏదో ఒక సినిమా చూచివచ్చినట్లుంది.

సాటిలేనిసంస్కృతిరాయబారి-రవీంద్రుడు

—ఆర్.ఎన్.శర్మ ఎంఏ;బి.ఎల్.

అనాది నుండియు విదేశ పండితులు మనదేశము వచ్చుట, మన దేశపు పండితులు విదేశములకు వెళ్లుటకలదు. దేశము పరాధీనమైన విమ్మట కూడ వివేకానందుడు మొదలగువారు విదేశములకువెళ్ళి అచ్చటివారికి మనసనాగరికత స్వరూపస్వభావములనువివరించిరి. శ్రీనివాస శాస్త్రి రాధాకృష్ణన్, శ్రీమతి సరోజినీదేవి మొదలగువారు ఈ రంగములో ఎంతయో కృషిజరిపిరి. భారత దేశము రాజకీయముగా అస్వతంత్రముగా నున్నను, భారతీయ సంస్కృతి సజీవ సంస్కృతియేఅనియు అందుండి ఇతరులు తెలుసుకొనవలసిన విషయములున్నవనియువిరిమూలమున పాశ్చాత్యులు గ్రహింపగలిగిరి. దేశం విదేశీయుల పాలమన్నను, వీరికి యెట్టి అధికార సహకారము లేకపోయినను కేవలము స్వశక్తితో ఈ కార్యమును నిర్వహించిరి. అట్టి సంస్కృతిరాయబారులలో రవీంద్రునకు ఉన్నత స్థానం కలదు.

ఆయన రచనలు ప్రసంగములుభారతీయుల ప్రతిభకు కార్యాణములయి విదేశీయులకు భారతదేశముపై గౌరవము కల్గించినవి.

ఆయన సుమారు పన్నెండుతడవలు విదేశములలో పర్యటించెను. 1932 సంవత్సరాత్ర వృద్ధాప్య, అనారోగ్య కారణములవల్ల విదేశ పర్యటనలు చేయుట విరమించుకొనెను. ఆయన పేరు వినని దేశము లేదు. 1926 సంవత్సరంనందు ఇటలీదేశపు నియంత ముసోలినీ ఆయనను ఆహ్వానించి ప్రసంగించెను. నార్వేలో ఆదేశపు రాజు. ఆయనకు స్వయముగా అభినందనలు తెలిపెను. ఈజిప్టులో ఆయన గౌరవార్థము ఆదేశపు పార్లమెంటు సమావేశమును జాయిదానేసిరి. 1932 లో ఇరాక్ దేశపు రాజు రాజా పాపహిల్వీ ఆహ్వానముపై ఆయన ఆదేశమునకు వెళ్ళెను. అచ్చట రాజు గౌరవములతో ఆయనకుస్వాగతమిచ్చిరి. ఆయన 72 వ జన్మదినోత్సవము అచ్చటనే జరుపబడెను. ఆ దేశపు రాజు కూడ అందు పాల్గొనెను. మాస్కోలోనిస్టేటు మ్యూజియములో రవీంద్రునిచిత్రప్రదర్శనము జరిగినప్పుడు సభా మందిరము ప్రముఖ రచయితలు, కళాకారులతో నిండిపోయెను. విదేశీ సంస్కృతి కాంధవ్యముల సమితి అధ్యక్షుడీయనను "నేడు అత్యధిక ప్రముఖులయిన రచయితలు తత్వవేత్తలందోరకు". అని ప్రశంసించిరి.

1921 సం.న రవీంద్రుడు బెర్లిన్ విశ్వవిద్యాలయములో ప్రసంగించినప్పుడు విద్యార్థులు చూపిన భక్త్యావేశములకు మేరలేదు. సభాభవనములో స్థలము కొరకు తొడి తొక్కిడిలో పెక్కుమంది విద్యార్థులు సొమ్మసిల్లిరి. పెక్కుచోట్ల ఆయన గానము చేసిన కవిత వారికర్థముగాక పోయినను మరల,మరలపాడించుకొనిరి.ఈవిరాధన ఒక్కొక్క పారిరవీంద్రునకుఉత్కిరి నిక్కిరి కలిగించసాగెను. అనేక ప్రభుత్వములు తమఅతిథిగా ఆహ్వానించినవి. అనేకరాష్ట్రాలప్రభుత్వవిమానములు ఉపయోగించుకొమ్మని కోరిరి. ఆయన విద్యాలయమునకు ఉదారముగా కానుక లిచ్చిరి. రవీంద్రుడు పొందినతగౌరవముల వల్ల భారతావని గౌరవింపబడినది.

ఆయన,గంధములు వివిధయూరోపియన్ భాషలలోనికి అనువదించబడినవి. 1921 సం.కొద్ది మాసములవ్యవధిలో కొన్నిలక్షల ప్రతులు జర్మనీలో అమ్ముడయ్యెను రష్యాలో 1941 కి పూర్వం ఆయనరచనలను ఆంగ్లం నుండి అనువదించుకొనుచుండిరి. 1941 తర్వాత బంగాళాషలోని మూలగ్రంథములనుండి అనువదించుకొనుట ప్రారంభించి, గీతాంజలి 1913 లో స్పీడిష్, డేనిష్ భాషలలోనికి. 1914లో అండ్రీగిడ్ జే ఫ్రెంచిభాషలోనికి.1919 లో స్పానిష్ భాషలోనికి 1921 లో జర్మనుభాషలోనికి అనువదింపబడెను. ప్రసిద్ధ ప్రతిభా రచయిత పర్. సి. వై. చిరామణిగారు తమ యూరపు పర్యటనలో ఫ్రాన్సు జర్మనీ, బెల్జియం మొదలగు దేశములందు ప్రతి పుస్తకాలయందు టాగూరు రచనల అనువాదములను చూచిరి. ఒకవాడు వారు ఒక వార్తా దేశస్థునితో కలిసి పారిస్ నుండి వర్సైల్సువరకు ప్రయాణము చేయుట కవకాశమిచ్చెను టాగూరు పేరు తమ దేశములో యింటింట తెలియునని తమ భాషలోనికి అనువదింపబడిన టాగూరు గ్రంథములన్నింటిని తాను చదివితిననియు అతడు చెప్పెను. అంతేకాక భారతీయ ప్రజలు ప్రపంచమంతటిలోను మిక్కిలి విద్యావంతులై యుండవచ్చుననెను. నిరక్షరాస్యతకు తరొక పేరు మా దేశమని చింతామణిగారు చెప్పగా అతడు నమ్మలేకపోయెను. "టాగూరు దేశస్థులకు నిరక్షరాస్యతా! అది నమ్మవిలుకాని మాట అని ఆశ్చర్యపడెను".

ప్రసిద్ధ కవయిత్రి శ్రీమతి సరోజినీదేవి బుడాపెస్టులోని ఒక వైద్యశాల చూచుటకు వెళ్ళినది. అప్పుడు ప్రతిరోగి చేతులోను రవీంద్రుని గ్రంథముండుట ఆమెకు కనపడెను. అది హంగేరి భాషానువాదము.

అనేక మంది పాశ్చాత్య రచయితలకు, కళాకారులకు ఈయనపై అపార గౌరవాదరములు కలవు. సర్ విలియం రోథెన్‌స్టన్ గీసిన టాగూరు చిత్రమును బ్రిటిష్ గ్రంథాలయము దేనిలోనైన పెట్టవలెనని జార్జి బెర్నార్డుషా సూచించెను. ప్రసిద్ధ ఫ్రెంచి రచయిత రోమేరోలాకు రవీంద్రునిపై అపారభక్తి గౌరవములు కలవు. తాను రవీంద్రుడు కలసి తీయించుకొన్న ఛాయా చిత్రపు పటమును1935లోఆయన వేలాజీసుభాష్ చంద్రబోస్‌కు బహూకరించుచు దానిని ప్రాచ్య పశ్చిమముల సమావేశమని వర్ణించెను. ఆయన ప్రాసిన గాంధీ మహాత్ముని జీవిత చరిత్రలో గాంధీ, టాగూరుల మధ్యగల భేదములను చక్కగా వివరించెను. టాల్‌స్టాయ్, ఐన్‌స్టీన్ మొదలగు ప్రముఖులు, రవీంద్రుని మిత్రులు, అనేకమంది పాశ్చాత్య కవులు, రచయితలు ఆయన ఈ యుగములోని మహాకవులలో ఒకరను విషయము గుర్తించి, ఆయనను గురుభక్తితో నారాధించిరి. వారిలో చిలీదేశపు నోబెల్ బహుమానగ్రహీత లెపిమిస్ట్రల్ ఒకరు.

అయితే ప్రపంచంలో అన్నిరకములవారు ఉందురుగదా? 1913 లో నోబెలు బహుమానమివ్వబడినప్పుడు అమెరికా కెనడా దేశములోని కొన్ని పత్రికలు గోలచేసినవి. శ్వేత జాతీయుడు కాని వ్యక్తికి యిట్టి బహుమానము ఇచ్చుటయేనా అని ప్రశ్నించినవి. విశ్వ పేరుగల ఆ రచయితకు ఈ బహుమానమివ్వబడినట్లు ప్రకటింపబడినప్పుడు ఆ మాటలు నమ్మలేకపోతిమనిమరొక పత్రిక వ్రాసినది. పీరికి ప్రత్యుత్తరముగా 1919 లో వ్రాసిన రచయిత రవీంద్రునిపై ఒక వ్యాసమును వ్రాసెను. తన స్వదేశములో ఇంతటి ఖ్యాతి పొందిన ఒక మహా రచయితను కొద్ది సంవత్సరముల క్రిందటివరకు విస్మరించుట మన సంస్కృతిలోని సంకుచితత్వమునకు తార్కాణమనెను. మన ఆలయములకన్న భిన్నమైన ఆలయములు కలకోట్లాది ప్రజలు ఉన్నారని మనము గుర్తించుటలేదు. అని వారిని హెచ్చరించెను.

అంతకన్నా వింతయైన విషయము 1927 లో లిథువేనియా ప్రభుత్వము తీసికొనినచర్య. షేక్సుపియర్, ఆస్కార్ వైల్డు, టాగూర్ ఈ ముగ్గురి గ్రంథములు అమ్మరాదని నిషేధించెను వీరి రచనలు నైతిక విరుద్ధములు సంఘ శ్రేయస్సుకు భంగకరములనట!

టాగూరు పొందిన గౌరవములు ఆయన వ్యక్తిగత కీర్తిని మాత్రమే పెంచలేదు. భారత దేశపు ఖ్యాతిని ఇనుమడింపజేసినవి. నాలుగు సంవత్సరములక్రిందట విదేశములలో జరుపబడిన టాగూరు శతజయంతిఉత్సవములు ఆయన పొందిన అంతర్జాతీయ ఖ్యాతికి నిదర్శనములు. సంస్కృతి రాయబారిగా ఆయనప్రతిభకు కార్యాణములు

గుండె జబ్బులను నిరోధించడం ఎలాగ?

ఆచార్య పి. లుకోమ్‌స్కీ
(సోవియట్ వైద్యశాస్త్ర పరిషత్ సభ్యులు, అఖిల యూనియన్ గుండె వైద్యుల సంఘాధ్యక్షులు)

ఇదివరలో నయం చేయజాలని అనేక రకాల గుండె జబ్బులికిప్పుడు చికిత్సలు చేయబడుతున్నాయి. మంచి ఫలితాలు కూడా కనబడుతున్నాయి. మొట్ట మొదట ఇది, రక్తపుపోటువల్ల వచ్చే వ్యాధులకు వర్తిస్తుంది. దాన్ని మందులతో నయంచేసే పద్ధతులు లేవనేచెప్పాలి. గత 10-15 సంవత్సరాలలోనూ రక్తపు పోటును కంట్రోలు చేయడానికి తోడ్పడే మందులు చాలా వచ్చాయి. అవి ఆ వ్యాధిని పూర్తిగా నయం చేయవు. కాని రక్తనాళాలలోని రక్తపు ఒత్తిడిని ఒక స్థాయిలో వుంచడానికి తోడ్పడతాయి. మొట్టమొదటి విషయం, యీ మందులను వాడటంవల్ల ఆ వ్యాధి ఎక్కువ అవదు. రెండవది, రక్తపుపోటు మూలముగా వచ్చే గుండె కండరాలకు సంబంధించిన వ్యాధులను నివారించవచ్చు. రక్తపుపోటు మూలముగా రక్తనాళాలు బిరుసెక్కడం, గుండెనొప్పి, గుండె కండరాలు సరిగా పనిచేయకపోవడం మొదలైన వ్యాధులు రావచ్చు.

ఈ వ్యాధులనిట్టికీగల కారణాలలో అత్యంత ప్రధానమైనది నరాల పరిస్థితి. మనిషి యొక్క స్వభావమూ, దీని దృష్ట్యా మనిషిని సరియైన పద్ధతిలో పెంచడమనేది ముఖ్యమైన పాత్ర వహిస్తుంది

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

8-8-1965 ఆదివారము నుంచి 14-8-1965 శనివారము వరకు

గమనగతి: వృషభములో రాహువు- మిథునములో గురుడు- కర్కటకములో రవి--సింహములో బుధుడు- 18 వరకు శుక్రుడు- కన్యలో 9 వరకు కుజుడు- 14 నుంచి శుక్రుడు- తులలో 10నుంచి కుజుడు వృశ్చికములో శనుడు- కుంభములో శని- ధనుర్మకర, కుంభములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. లాభప్రదమయిన కాలము. కాని ఆపద, హాని, కలహము, దరిద్రదశ, లోకుల దృష్టిలో తేలిక తనము సంప్రాప్తమవుతవి 9 వరకు ఇనుమడించిన లాభము 10 నుంచి ఇనుమడించిన కలహము 18 వరకు సుఖము 14నుంచి క్లేశము. 10,11,12 తేదీలు మంచివి. అశ్విని- క్రయ విక్రయ మూలక ధనలాభము. 9 బంధు దర్శనము రాజజన సల్లాపము. 14 బంధు దర్శనము. మాటసోల్లాసము, ఇష్టమిత్రగోష్ఠి, విద్యోదయాశ్రమము, శుభకార్య ప్రయత్నము. 10 ఇష్టమిత్రగోష్ఠి, స్వకార్యానుకూల్యము, 14 బంధుదర్శనము, సంగీత సరసల్లాపములు కృత్రిమ-ఆకస్మిక రాజసన్మానము. 10 బంధు దర్శనము, అప్రియ వార్తాశ్రవణము.

వృషభం

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు

ఈ వారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమయిన కాలము, సంపద అవిచ్ఛిన్నముగా ఉంటుంది. లాభము ఎడతెగకుండా ఉంటుంది. కాని వైరము, ఇనుమడించిన భీతి సంప్రాప్తమవుతవి. 9 వరకు వైకల్యము 10నుంచి ఇనుమడించిన లాభము 18 వరకు ఇనుమడించిన సుఖము 14 నుంచి సుఖము 18, 14 తేదీలు మంచివి. రోహిణి- వ్యాపారాది ఉద్యోగ మూలక ధన లాభము. 11 ఇష్టమిత్రగోష్ఠి, మనోవైకల్యము, మృగశిర-నూతన కార్యనిర్మాణము. 11 బంధు దర్శనము, చంచల మనస్సు 12 ఇష్టమిత్రగోష్ఠి, చపలత్వము.

మిథునం

మృగశిర 3,4 పాదములు. ఆర్ద్ర పునర్వసు 1,2,3 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభమయి వ్యాకులత్వముతో అంతమవుతుంది. సంతోషప్రదమైనకాలము, కాని హాని, శిక్షపుట, భీతి, విడువని వ్యయము కుటుంబ పీడ సంప్రాప్తమవుతవి. 9 వరకు ఇనుమడించిన భీతి 10 నుంచి వైకల్యము 18 వరకు సుఖము 14 నుంచి సుఖము 8,9,10 తేదీలుమంచివి ఆర్ద్ర- మిత్రజన సల్లాపము 12 బంధు దర్శనము. మృదుమధుర పదార్థ భక్షణము. ఇష్టమిత్రగోష్ఠి, ఇతరుల వలన శ్రమ. పునర్వసు- వంచకులయిన మిత్రులవలన మోసము, 8 ఇష్టమిత్రగోష్ఠి, అరణ్యవస్తు ప్రాప్తి. 12 బంధు దర్శనము, దూర వార్తా శ్రవణము 18 ఇష్టమిత్రగోష్ఠి, కళాయోగము.

కర్కాటకం

పునర్వసు 4 పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము ధన ప్రాప్తితో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. లాభము ఇనుమడించి ఉంటుంది. కాని క్లేశము, స్థానచలనము, ఇనుమడించిన దుఃఖము సంప్రాప్తమవుతవి. 9 వరకు తిరుగులేకలాభము 10 నుంచి శ్రమ భీతి. 18 వరకు అదృష్టము 14 నుంచి సౌఖ్యము 18, 14 తేదీలుతప్ప తక్కిన అన్నిరోజులూ మంచివే. పుష్యమి- విచిత్ర వస్తు లాభము. 8 బంధు దర్శనము ధన వ్యవహారములో ఆలోచన 18 బంధు దర్శనము, నాటకములు, సినిమాలు చూచుట. ఇష్టమిత్రగోష్ఠి, నిర్మల మనస్సు. ఆశ్లేష- రాజకీయ వ్యవహార భీతి. 9 ఇష్టమిత్రగోష్ఠి అన్యసహాయాపేక్ష, 18 బంధు దర్శనము, నాట్యదర్శనము. 14 ఇష్టమిత్రగోష్ఠి, స్వేచ్ఛా విహారము.

సింహం

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము

ఈవారము నష్టముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము, కాని హాని, దొడుగలు, విరోధము, నిర్బంధ పరిస్థితి, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 9 వరకు ఇనుమడించిన వ్యయము 10 నుంచి ఇనుమడించిన లాభము. 18 వరకు ఆరోగ్యము 14 నుంచి అదృష్టము. 8, 9 తేదీలుతప్ప తక్కిన అన్నిరోజులూ మంచివే. మఘ- రాజకీయ వ్యవహారాటంకము, 9 బంధు దర్శనము పుణ్యకార్యాచరణ, సంతోషప్రదమైన కాలము. శుభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది.

కన్య

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త, చిత్త 1, 2 పాదములు

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. సౌఖ్యము ఇనుమడించియుంటుంది. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కాని అనారోగ్యము వెన్నంటియే యుంటుంది. ధననాశము, సంతాపము సంప్రాప్తమవుతవి 9 వరకు భేదము 10 నుంచి వ్యయము, 18 వరకు ఐశ్వర్యము 14 నుంచి ఇనుమడించిన ఆరోగ్యము. 18,14 తేదీలు మంచివి. హస్త-మిత్రజన సహాయము. 11 ఇష్టమిత్రగోష్ఠి, కలసివచ్చిన పని చెడుట. చిత్త-స్వాధికారాభివృద్ధి. 11 బంధుదర్శనము, పుణ్యకార్యాచరణ. 12 ఇష్టమిత్రగోష్ఠి చోరభీతి.

తుల

చిత్త 3, 4 పాదములు. స్వాతి, విశాఖ 1,2,3 పాదములు,

ఈ వారము లాభముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. జయప్రదమైన కాలము, సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంతానయోగ క్షేమములు మేలుగా ఉంటవి. కాని అపరాధము, పీడ సంప్రాప్తమవుతవి 9 వరకు సంతానము 10 నుంచి భేదము 18 వరకు ఇనుమడించిన సంతోషము 14 నుంచి ఐశ్వర్యము, 8,9, 10 తేదీలు మంచివి. స్వాతి-సద్విద్యా కార్యాలోచనము, 12బంధుదర్శనము నీటికి సంబంధించిన వస్తు లాభము. ఇష్టమిత్రగోష్ఠి, శరీరపీడ. విశాఖ- అకారణ శత్రుత్వము 8 ఇష్టమిత్రగోష్ఠి, ఘనకార్య ప్రయత్నము. 12 బంధుదర్శనము, దేవతాభక్తి 18 ఇష్టమిత్రగోష్ఠి, యత్నీకృత కార్య సాఫల్యము.

వృశ్చికం

విశాఖ 4 పాదము.

అనూరాధ, జ్యేష్ఠ.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది, శత్రువులు వశులయిపోతారు. కాని హాని, ఇనుమడించిన భీతి, అనారోగ్యము, దరిద్రత సంప్రాప్తమవుతవి. 9 వరకు జయము 10 నుంచి సంతాపము 18 వరకు అవమానము 14 నుంచి సంతోషము. 10,11,12 తేదీలు మంచివి. అనూరాధ-ఆత్మబంధువైషమ్యము 8 బంధుదర్శనము, ధననిష్కర్షచ్చి, 18 బంధు దర్శనము, జ్యోతిష విద్యా ప్రసంగము ఇష్టమిత్రగోష్ఠి, కళాయోగము, జ్యేష్ఠ- ప్రాణ మిత్ర వైషమ్యము, 9 ఇష్టమిత్రగోష్ఠి,కారాగారము, 18 బంధు దర్శనము, శుభవార్తలు వినుట 14 ఇష్టమిత్రగోష్ఠి కేళీ విలాసము.

ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈ వారము సుఖముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. ఆరోగ్య ప్రదమైన కాలము, సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంపద ఎడతెగకుండా ఉంటుంది. కాని కార్యవిఘ్నములు, క్లేశము, అనారోగ్యము సంప్రాప్తమవుతవి. 9వరకు ధననష్టము 10 నుంచి జయము 18 వరకు స్త్రీ లాభము 14 నుంచి అవమానము, 18,14 తేదీలుమంచివి, మూల-ధనవిషయమై ప్రయత్నము. 9బంధుదర్శనము సుఖభోజనము, 14 బంధుదర్శనము. ధనలాభము, ఇష్టమిత్రగోష్ఠి, శరీరలోలత్వము, పూర్వాషాఢ-మిత్రజన వశకార్యానుకూల్యము, 10 ఇష్టమిత్రగోష్ఠి, శుభప్రదమైన వస్త్రధారణ. 14 బంధుదర్శనము, ధనలాభము. ఉత్తరాషాఢ-యత్న కార్యదీక్ష. 10 బంధు దర్శనము, అమితాహార భక్షణము.

మకరం

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని ఇనుమడించిన హాని, అనారోగ్యము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 9 వరకు వ్యయము 10 నుంచి ధనసమృద్ధి 18 వరకు శుభకార్యము 14 నుంచి ఇనుమడించిన సుఖము. 10,11,12 తేదీలు మంచివి. ఉత్తరాషాఢ-ప్రయాణ ప్రయత్నము 8 బంధుదర్శనము, ధనలాభము, ఇష్టమిత్రగోష్ఠి, ఇతరుల వలన శ్రమ. శ్రవణం- వంచకులయిన మిత్రులవలన మోసము, 8 ఇష్టమిత్రగోష్ఠి, అరణ్యవస్తు ప్రాప్తి. 12 బంధు దర్శనము, దూర వార్తా శ్రవణము 18 ఇష్టమిత్రగోష్ఠి, కళాయోగము.

కుంభం

ధనిష్ఠ 3,4 పాదములు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదములు,

ఈ వారము ప్రమోదముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము, శత్రువులు వశించిపోతారు. కాని ఆపద, కలహము వ్యసనము సంప్రాప్తమవుతవి. 9 వరకు భీతి. 10 నుంచి వ్యయము 18 వరకు క్లేశము 14 నుంచి భీతి శతభిషం- ప్రయత్నముతో కార్యసాధనము12 బంధుదర్శనము, సంఘములో గౌరవము ఇష్టమిత్రగోష్ఠి. మంద వ్యవహారములు, పూర్వాభాద్ర-ఆకస్మిక ధన వ్యయము. 8 ఇష్టమిత్రగోష్ఠి, విచిత్ర వార్తలను వినుట.12 బంధుదర్శనము సత్కథా శ్రవణము, 18 ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసము.

మీనం

పూర్వాభాద్ర 4 పాదము ఉత్తరాభాద్ర, రేవతి,

ఈ వారము లాభముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. ఆభరణ ప్రాప్తి యుండగలదు. కాని విడువని వ్యయము, చిత్త చాంచల్యము, క్లేశము, శోకము కలహము సంప్రాప్తమవుతవి. 9 వరకు ఇనుమడించిన కలహము 10 నుంచి భీతి 8,9,10 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర-విచిత్రధనలాభము, 8 బంధుదర్శనము, ధన విషయమై ప్రయత్నము, 18 బంధు దర్శనము, వర్తకపన స్నేహము. ఇష్టమిత్రగోష్ఠి, ప్రియ వస్త్ర ధారణ, రేవతి-యత్నీకృత కార్యాలస్యము. 9 ఇష్టమిత్రగోష్ఠి సాహస కార్యాచరణము. 18 బంధుదర్శనము, లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట. 14 ఇష్టమిత్రగోష్ఠి, చిత్రవస్త్ర ధారణ.

ఐదవ ఉక్కు కర్మాగారానికై స్థలనిర్ణయం

ఈ మాసాంతంలోగా వెల్లడికి అవకాశం

న్యూఢిల్లీ, ఆగస్టు 7

భారత ప్రభుత్వం సర్వరదలచే ఐదవ ఉక్కుకర్మాగారానికై స్థలనిర్ణయం గూర్చి ఆంగ్లో అమెరికన్ నిపుణుల బృందం అందజేసిన నివేదికను కేంద్ర ప్రభుత్వ వివిధమంత్రాంగాల నిపుణులు పరిశీలిస్తున్నారు. ఈ నిపుణుల పరిశీలన ముగిసినపిదప ఉక్కుగనుల మంత్రాంగము తమ నిర్ణయాల మంత్రిమండలి ఆమోదానికి ఉంచగలదు.

ఎట్టి పరిస్థితులలోనైనా ఐదవ ఉక్కుకర్మాగారానికై స్థలనిర్ణయం ఈ మాసాంతంలోగా తెలియగలదు.

ఆంగ్లో-అమెరికన్ నిపుణులబృందం గత జూన్‌లో ఈ కర్మాగారముపై అందచేసిన నివేదికలో విశాఖపట్టణానికి ఆతర్వాత హోస్పేట కు తర్జీ ఇచ్చింది.

వ్యవసాయ కూలీలకు కనీస వేతన నిర్ణయం

కనీస వేతనాల చట్టాన్ని సవరించ నున్నట్లు కేంద్ర కార్మికమంత్రి వెల్లడి

కొత్తఢిల్లీ, ఆగస్టు 7

గ్రామీణప్రాంత కార్మికులకు,వ్యవసాయ కూలీలకు, కనీస వేతనాల నిర్ణయించే విషయాన్ని ప్రభుత్వము పరిశీలిస్తున్నదని కేంద్ర కార్మికమంత్రి శ్రీసంజీవయ్య వెల్లడించారు.

సమస్యను సాకల్యంగా పరిశీలించి, కనీసవేతనాల చట్టాన్ని ఇందుకు అనుగుణంగా సవరించటానికి తగిన సూచనలను చేయమని, తమ తమ మంత్రిత్వ శాఖ కార్యదర్శిని కోరినట్లు కూడా వీరు చెప్పారు.

మూడురోజులుగా ఇచ్చట జరుగుతున్న అఖిలభారత వ్యవసాయ కూలీల పదవ్వు ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ కార్మికశాఖామంత్రి ఈ విషయాన్ని చెప్పారు.

వ్యవసాయకూలీల కనీస వేతనాల చట్టాన్ని చేసినప్పటికీ, దాన్ని గట్టిగా అమలుజరిపినప్పటికీ, భూమిలేని వ్యవసాయకూలీల సమస్యలు తీరవని,అందుచేత ప్రజాసేవాసంస్థలు ఇందుకు కృషి చేయాలని శ్రీ సంజీవయ్య అన్నారు.

వ్యవసాయ కూలీల సంక్షేమాన్ని చూచే వివిధ సంస్థల మధ్య సమన్వయం లేదని ఒప్పుకుంటూ, అట్టి సమన్వయాన్ని తాము ఏర్పరచ ప్రయత్నిస్తామని కార్మికమంత్రి అన్నారు.

కాని ఇనుమడించిన హాని, అనారోగ్యము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 9 వరకు వ్యయము 10 నుంచి ధనసమృద్ధి 18 వరకు భీతి. 14 నుంచి స్త్రీ లాభము, శ్రవణం-యత్నీకృత కార్య సాధనము, 11 ఇష్టమిత్రగోష్ఠి బంధుకము. ధనిష్ఠ-సంగీత సాహిత్య సరసల్లాపములయందు ఆసక్తి. 11 బంధుదర్శనము, భోజనమువల్ల నీరసము, 12 ఇష్టమిత్రగోష్ఠి చింతవార్తలను వినుట.

కుంభం

ధనిష్ఠ 3,4 పాదములు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదములు,

ఈ వారము ప్రమోదముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము, శత్రువులు వశించిపోతారు. కాని ఆపద, కలహము వ్యసనము సంప్రాప్తమవుతవి. 9 వరకు భీతి. 10 నుంచి వ్యయము 18 వరకు క్లేశము 14 నుంచి భీతి శతభిషం- ప్రయత్నముతో కార్యసాధనము12 బంధుదర్శనము, సంఘములో గౌరవము ఇష్టమిత్రగోష్ఠి. మంద వ్యవహారములు, పూర్వాభాద్ర-ఆకస్మిక ధన వ్యయము. 8 ఇష్టమిత్రగోష్ఠి, విచిత్ర వార్తలను వినుట.12 బంధుదర్శనము సత్కథా శ్రవణము, 18 ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసము.

మీనం

పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర, రేవతి,

ఈ వారము లాభముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. ఆభరణ ప్రాప్తి యుండగలదు. కాని విడువని వ్యయము, చిత్త చాంచల్యము, క్లేశము, శోకము కలహము సంప్రాప్తమవుతవి. 9 వరకు ఇనుమడించిన కలహము 10 నుంచి భీతి 8,9,10 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర-విచిత్రధనలాభము, 8 బంధుదర్శనము, ధన విషయమై ప్రయత్నము, 18 బంధు దర్శనము, వర్తకపన స్నేహము. ఇష్టమిత్రగోష్ఠి, ప్రియ వస్త్ర ధారణ, రేవతి-యత్నీకృత కార్యాలస్యము. 9 ఇష్టమిత్రగోష్ఠి సాహస కార్యాచరణము. 18 బంధుదర్శనము, లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట. 14 ఇష్టమిత్రగోష్ఠి, చిత్రవస్త్ర ధారణ.

వెన్నుపూసలోని రక్తనాళానికి శస్త్ర చికిత్స

మాస్కో, ఆగస్టు 7

సోవియట్ వైద్యశాస్త్రపరిషత్తుకు చెందిన వాడీ పరిశోధక సంస్థలోని వాడీ శాస్త్రజ్ఞులైన డ్జహాన్ డ్జిహిల్లాడ్జె,శస్త్ర వైద్యులైన యూరీ లొగాశిరోవ్‌లు, ప్రయోగాత్మక శస్త్ర విద్యా సంస్థలోని వైద్యులతో కలిసి వెన్నుపూసలోని శుద్ధ రక్తనాళానికి శస్త్ర చికిత్సచేసే కొత్త పద్ధతులను కనిపెట్టారు. ఈ శస్త్ర చికిత్స చాలా క్లిష్టమైనది.

వెన్నుపూసలోనుంచీ, మెదడులోనుంచీపోయే రక్తనాళాలే మెదడుకు రక్తాన్ని సప్లయి చేస్తాయి. మెదడుకు అయిదారు నిమిషాలసేపు రక్తం సప్లయి కాకపోతే మనిషి చనిపోతాడు.

రక్తనాళాలలోని రక్తం గడ్డకట్టడమనే వ్యాధివల్ల మెదడుకు రక్తం సప్లయి కాకపోవచ్చు. దాని ఫలితంగా మెదడుకు కావలసిన ప్రాణవాయువు అందదు. అటువంటి సందర్భాలలో వెంటనే పక్షవాతం వస్తుంది. ఆకస్మిక మరణం తప్పదు. అయితే ఆ మరణం ఒక నెలలో రావచ్చు. సంవత్సరంలో రావచ్చు, మూడుతేళ పదేళ్లలో రావచ్చు. కాని అంతవరకూ ఆ మనిషి ఆశక్తుడుగానే వుంటాడు.

కంఠం గుండా మెదడుకు వెళ్ళే రక్తనాళాలపై సోవియట్ యూనియన్‌లో చాలా వైద్యశాలల్లో శస్త్ర చికిత్సలు చేయబడుతున్నాయి.ఇప్పుడు వెన్నుపూస గుండా వెళ్ళే రక్తనాళాలపై ప్రయోగాలు జరుగుతున్నాయి. ఇటీవలనే అలాంటి శస్త్ర చికిత్స ఒకటి జరిగింది. రోగి, నికొలాయ్ అనే 52 ఏళ్ల మాస్కో కారు డ్రైవరు.

ఒకరోజున నికొలాయ్, రోడ్డును దాటుతూ వుండగా తలతిప్పి మైకం వచ్చాయి. ఆ తరువాత కొన్నిరోజులు ఉదయానే కళ్ళముందు రంగు రంగుల చుక్కలు కనబడుతూ వుండేవి. ఒకనాడు తీవ్రమైన తలనొప్పి వచ్చి, స్మృతరం తప్పిపడి పోయాడు, మరి కొంతసేపటికి అది మళ్ళీ వచ్చింది. అప్పుడు ఆతనిని వైద్య సంస్థకు తీసుకువెళ్ళారు.

ప్రయోగాత్మక శస్త్ర చికిత్సా సంస్థకు చెందిన యూరీ లొగాశిరోవ్, ఇగోర్ బెలిచెంకో అనే ఇరువురు శస్త్ర వైద్యులు ఆ శస్త్ర చికిత్సను చేశారు. ఇది కొత్త రకమైన శస్త్ర చికిత్స అంటా ఇరువురు శస్త్ర వైద్యులున్నారు.

ఆ రక్తనాళం ఒక సెంటీమీటరు వ్యాసం కలిగివుంది దాని మొదట్లో ఒక శాఖలో రక్త గడ్డకట్టి వుంది. ఆ శాఖ వ్యాసం రెండు, మూడు మిల్లీమీటర్లు మాత్రమే వుంది. దానిలోని గడ్డకట్టిన రక్తాన్ని తొలగించే ఉత్తమ మార్గం ఏమిటా అని శస్త్ర వైద్యులు ఒక క్షణంసేపు ఆలోచించారు. దాని అవశేషాలు ఏమీలేకుండా పూర్తిగా తొలగించాలి లేకపోతే అది తిరిగి పెరగడానికి అవకాశం వుంది. కత్తెరతో అది కత్తిరించి వేయబడింది.

ఆ తరువాత సాధారణంగా ఆ రక్తనాళానికి కట్లువేస్తారు. నికటేళ రక్తనాళం బాగా దెబ్బతినివుంటే ఆ భాగాన్ని తొలగించి దాని స్థానే కృత్రిమరక్తనాళపు ముక్కను అతుకు పెడతారు. ఏదిచేసినా సరిగానూ, త్వరగానూ జరగాలి. అంతా పది నిమిషాలలో అయిపోవాలి. లేకుంటే మెదడులోని జీవకణాలు, తగినంత ప్రాణవాయువు లేక దెబ్బతింటాయి. అవి ఒకసారి చెడిపోయాయంటే తిరిగి పునరుద్ధరించడం అసంభవం.

పైన చెప్పిన శస్త్ర చికిత్స మూడు గంటలసేపు పట్టింది. అంతసేపూ కృత్రిమ గుండెకాయ, ఊపిరి తిత్తులు గల యంత్ర సాధనం సహాయంతో రోగి గుండెకు రక్తాన్ని, ప్రాణవాయువునూ సప్లయి చేశారు.

ఇప్పుడు నికొలాయ్ పూర్తి ఆరోగ్యవంతుడయాడు. ఆ వైద్య సంస్థవారు చెప్పిన కొన్ని ప్రత్యేక వ్యాయామాలను అతడు రోజూ చేస్తున్నాడు. త్వరలోనే అతడు తిరిగి తన ఉద్యోగంలో ప్రవేశిస్తాడు.

(సోవియట్ వార్తా సంస్థ)

మహారాష్ట్రంలో ఇప్పటికి 915 గ్రామదానాలు

హైదరాబాదు, ఆగస్టు 7

విదర్భ ప్రాంతంలోని గ్రామదాన యాత్రా సందర్శనములో జూలై 25వ తేదీవరకు మహారాష్ట్ర ప్రాంతములో మొత్తం 915 గ్రామదానాలు లభించాయి. బొంబాయి ప్రభుత్వం గ్రామదానచట్టాన్ని రూపొందించింది. రత్నగిరి, ధులియా, వార్ధా జిల్లాలలో దానాలుగాలభించిన కొన్ని గ్రామాలలో విశాల కార్యక్రమం ప్రారంభించ బడింది. మహారాష్ట్ర సర్వోదయ మండలి అధ్యక్షులు శ్రీ ఆర్. కె. పాటిల్, శ్రీ ప్రభాకర్ శాకూర్‌దాస్ బంగ్ గారల నాయకత్వాన మహారాష్ట్ర ప్రాంతములో గ్రామదాన కార్యక్రమం జయప్రదంగా కొనసాగుతూంది.

లేఖావళి

హెచ్. ఎస్. సి. పాఠ్య పుస్తకములు లేవు

ఆర్యా!

పాఠశాల తెరచి రెండు వారాలు అయినను హెచ్. ఎస్. సి ఇంగ్లీషు తెలుగు పుస్తకములు విద్యార్థులకు మార్కెట్‌లో లభించుట లేదు. యిక హిందీ పుస్తకము పాత పుస్తకమో, కొత్తదియోవిద్యార్థులకుస్పష్టమగుట లేదు. ఒక పక్క జూన్‌లో పాఠశాల ప్రారంభమునుండియే బోధన జరుగాలని విద్యాశాఖ ఆదేశమిస్తూ మరియొక పక్కన పుస్తకములు సరఫరా చేయింపలేని అసహాయస్థితిలోనున్నది. ఇక పుస్తకములు దొరుకునదికెయెదుకు? విద్యార్థులు చదువు పారంభించేదెపుడు? ఈ పుస్తకములను అందచేయవలసిన బాధ్యత ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయములపై వున్నది. అర్థరుపారం కొరకు కొన్నాళ్లు, పార్టెళ్ళ కొరకు కొన్నాళ్ళు ఎదురుచూస్తున్నా లాభంలేక పోతున్నది. పైగా ప్రత్యేక వేతనాలు పొందుచున్న స్పెషల్ ఆఫీసర్లు ఏం చేస్తున్నారు? ఈ రెండు విశ్వవిద్యాలయముల అసమర్థతకు హెచ్. ఎస్. సి. విద్యార్థుల భవిష్యత్తు గురి కావలసిందేనా? రాష్ట్ర ప్రభుత్వము దీనిని విచారించి ముందుముందు పైదాబాదునుండియే హెచ్.ఎస్.సి. వాచ్య పుస్తకములు లభ్యము కావాలని విద్యార్థిలోకంకోరుచున్నది. పరీక్షకోర్సు కూడ తగ్గింపవలెనని ప్రార్థిస్తున్నాము.

ఇట్లు;

శ్రీరామ్.

ఉచితంగా దూదిసప్లయి

హరిజనసేవక సంఘ నిర్ణయం

హైద్రాబాద్, ఆగస్టు 7

హరిజన సేవక సంఘం తమ కార్యకర్తలను కాము పడికి ఖాదీనే ధరించునట్లు ప్రోత్సహించుటకయి వారందరికి ఉచితంగా దూది అందజేయ వలెనని నిర్ణయించుకొన్నది. ఈ నిర్ణయాన్ని అనుసరించి అప్పుడే వేలాది కార్యకర్తలు ఉచితంగా దూదితీసుకొని మూలు వడుకుటకు పూనుకున్నారు ఈ ప్రణాళిక చాలా మంది హరిజన సంఘ కార్యకర్తలకు ప్రోత్సాహకరంగా వున్నదని హరిజన సేవక సంఘం కార్యదర్శి శ్రీ జీవన్‌జీ కాయి తెలియజేస్తూ వున్నారు.

వరంగల్ జిల్లా వైద్యశాఖ సిబ్బంది సమ్మె సంకల్పం

హైదరాబాద్, ఆగస్టు 6

వరంగల్ జిల్లావైద్యసిబ్బంది సర్వసభ్య సమావేశములో ప్రభుత్వము వారు తమ కోర్కెలను తీర్చనియెడల సమ్మె చేయ నిశ్చయించారు. మైసూరు సుల్తాను రాష్ట్రములతో సమానముగా కరువు భత్యం నగరభత్యం పెంచవలెనని వేతనాల బృందములో సిబ్బంది ప్రతినిధులను చేర్చాలని నిర్బంధ భీమావధకమును రద్దు చేయాలని వారు ప్రభుత్వమును కోరారు.

ఈకోర్కెల పరిష్కార విషయమై హైదరాబాదు శాఖవారు చేయదలచిన నిరాహారదీక్షను వారు కూడా సమర్థిస్తున్నారు.

ఇబ్రహీం పట్నంపద్ద ఉచిత వైద్య చికిత్సా కేంద్రము

హైదరాబాదు, ఆగస్టు 8

లైన్సుక్లబ్ వారు ఆంధ్రప్రదేశ్ సివిల్ అసిస్టెంటు సర్జన్‌ల సంఘము వారి సహకారముతో ఆగస్టు 8వ తేదీన ఇబ్రహీంపట్నంలో "ఉచితవైద్య చికిత్సా శిబిరము" నొకదానిని ఏర్పాటుచేయ నిశ్చయించారు, ఆరోగ్య శాఖామంత్రి శ్రీయస్.ఆర్.వైశివరాం ప్రసాదు ఈ శిబిరమునకు ప్రారంభోత్సవము జరుపుతారు పంచాయతీరాజ్ శాఖామంత్రి డాక్టరు-యం. యస్ లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహిస్తారు. 20మంది డాక్టర్ల బృందము ఉదయము 8.30 గంటలనుండి వీక్షరోగులను కేంద్రమువద్ద పరీక్షిస్తారు.

×+

పంచాయతీ రాజ్య ప్రశిక్షణ కేంద్రాల విచారణకు కమిటీ ఏర్పాటు

హైదరాబాదు ఆగస్టు 7

భారత దేశ మంతటా సాగుతూవున్న పంచాయతీ రాజ్య ప్రశిక్షణ కేంద్రాలు ఎలా పనిచేస్తున్నదీ విచారణ జరుపుటకై ప్రసిద్ధ గాంధీవాది శ్రీ జి రామచంద్రన్ అధ్యక్షతన ఒక కమిటీని కేంద్రప్రభుత్వం నియమించింది. ప్రశిక్షణ కేంద్రాలు పంచాయతీ కేంద్రాల్లో పనిచేస్తున్నా కార్యకర్తలకు మెంబర్లకు శిక్షణ ఏ పద్ధతిలో గరువుతున్నదీ విచారణ సంఘం పరిశీలిస్తుంది. ప్రశిక్షణ కేంద్రాల తీరుతెన్నులను గురించికూడా పరిశీలించి 1966డిసెంబరు నెలాఖరుకు యీ కమిటీ ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించ నున్నదని తెలుస్తూవుంది.

అరు కదుళ్ళ అంబర్ చరఖా

హైదరాబాదు, ఆగస్టు 7

ఖాదీ గ్రామోద్యోగ కమీషన్ వారి మధ్యప్రదేశ్ శాఖ ఆధ్వర్యాన పాణాపూర్‌లో అరుకదుళ్ళ అదర్శ అంబర్ చరఖా ప్రశిక్షణ కేంద్రం ప్రారంభించబడింది. యిది 45 రోజులపాటు జరుగుతుంది. మొత్తం పీద ప్రశిక్షణ పొందుతున్నవారు రోజుకు తేలికగా అరు చిలపల చొప్పున నూలు యీ రాట్నంమీద తీయగలిగారు. పూర్తిగా శిక్షణ పొందినమీదట రోజుకు 10 చిలపలవరకు నూలు వడకగలరని అనుకొంటూ వున్నారు. పీద ప్రజానీకానికి యీ చరఖా ఆర్థికంగా బాగా ఉపయోగపడుతుందని అంతా భావిస్తున్నారు.

భారతదేశానికి రు. 30 లక్షల టాక్టర్ విభాగాలు

కొత్తఢిల్లీ, ఆగస్టు 7

30 లక్షల విలువ చేసే ట్రాక్టర్లకు అవసరమైన విడి విభాగాలను సరఫరా చేయడానికి పోస్కోలో 'ట్రాక్టర్ ఎక్స్‌పోర్టు' సంస్థకూ, భారత ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ కార్పొరేషన్‌కూ మధ్య ఒక ఒడంబడిక జరిగింది. ఈ విడి విభాగాలు భారత దేశంలో ఉపయోగంలో వున్న 10,000సోవియట్ ట్రాక్టర్లకు ఉపయోగింప బడుతాయి. ఈ ఒడంబడిక పైన సోవియట్ వాణిజ్యసంస్థ తరపున ఎమ్.పి. ఎలిస్త్రతోవ్, భారత దేశం తరపున ఎమ్.ఎల్. కొచార్ సంతకాలుచేశారు: భారతదేశము సోవియట్ ట్రాక్టర్లను 1956లో దిగుమతి చేసుకోవడం మొదలుపెట్టింది ఇప్పుడు భారతదేశంలో 10,000 సోవియట్ ట్రాక్టర్లు ఉపయోగంలో వున్నాయి. రూపాయల్లో చెల్లించే పద్ధతిని యీ ట్రాక్టర్లు సరఫరా చేయబడ్డాయి.

అఖిలభారత సర్వోదయ సాహిత్య శిబిరం

ఇందోరులో అక్టోబరుమాసంలో జరుపుటకు ఏర్పాట్లు

హైదరాబాదు, ఆగస్టు 7

(స. ప్రె.)-అఖిల భారత సర్వసేవా సంఘ ప్రచురణ శాఖవారి ఆధ్వర్యాన ఆగస్టు మొదటివారంలో ఇందోరులో జరుపుటకు నిర్ణయించబడిన సర్వోదయసాహిత్య శిబిరం వర్షాలు విపరీతముగా కురుస్తూ ఉండటం మొదలుగాగల అనేకఅనివార్య కారణాల వల్ల ఆపివేయబడింది ఆశిబిరం అక్టోబరు10వ తేదీనుండి 17వ తేదీవరకు జరుపుటకు ఇప్పుడు నిర్ణయంచేయబడింది. శిబిర సంబంధమైన వివరాలు తెలుసుకొనగోరేవారు సర్వసేవా సంఘం ప్రచురణశాఖ. రాజఘాట్, వారణాసికి వ్రాసి తెలుసుకొనవచ్చును.

జబల్‌పూర్ జిల్లాలో గ్రామదానాల ప్రారంభం

హైదరాబాదు, ఆగస్టు 7

మధ్యప్రదేశ్‌కు చెందిన జబల్పూర్ పట్టణానికి 20 మైళ్ళదూరానవున్న తిన్సీ అను గ్రామప్రజలంతా కలిసి ఏకగ్రీవంగా తమ గ్రామాన్ని ప్రథమ దానముగా ప్రకటించారు. డాక్టరు దయానిధి పట్నాయక్, గంగాధర పాణకర్, మహిపాల్ సింగ్‌గురు, దీపచంద్ జైన్ గారలు యీ జిల్లాలో గ్రామదాన కార్యక్రమానికి పూనుకొని పనిచేస్తున్నారు. వినోబాభావే జబల్పూర్‌లో ప్రవేశించినప్పుడు తిన్సీ గ్రామ రైతులు గేటుదగ్గరవారికి స్వాగతము చెప్పి 11 గ్రామదాన పత్రాలు వారికి కానుకగా సమర్ప

10 వ సంయుక్త వారం

సురేష్ పిక్చర్స్

ప్రతిజ్ఞాపాలన

దర్శకత్వం: పి.యస్.రావు, సంగీతం: పి.రామారావు

రాహత్ మహల్ - ముషీరాబాద్, హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 —వాణి రిలీజ్

4 వ సంయుక్త వారం

సుదర్శన్ చిత్రా సమర్పించు

బాక్సర్



తా॥ ధారాసింగ్, ముంతాజ్, తబుసమ్, షేరి, రాజన్‌కపూర్, కమ్మో.

దర్శకత్వం: రాధాకాంత్ నిర్మాణం: ద్వారకదాస్, శ్రీనాథ్‌దాస్

అశోక్ - హైదరాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30

మరియు స్టేట్ టాకీస్ - బారంగాబాద్

—సుందర్ పిక్చర్స్ సర్క్యూట్ రిలీజ్

4 రోజులు మాత్రమే

దేవి శర్మాస్:

గంగా-కి-లహరేం

(రంగుల చిత్రం)

దర్శకత్వం: దేవి శర్మ సంగీతం చిత్రగుప్త

తా॥ ధర్మేంద్ర, సావిత్రి, కిషోర్ కుమార్, కుమ్ కుమ్, నజీర్ హుసేన్, రెహమాన్, అజిత్, మాస్టర్ వహీద్.

ప్యారడైజ్ - సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

నేడే చూడండి

షిష్‌మహల్

అమీర్‌పేట్

రామేశ్వర్ మీర్జాలగూడ

ఆటలు: 2-30, 6-00, 9-30

-ఈస్టిండియా రిలీజ్

నేడే చూడండి

పూర్తి మహాభారతం చలనచిత్ర రూపంలో ప్రథమ పర్యాయం ప్రదర్శించబడుచున్నది.

విజయశ్రీ పిక్చర్స్ సమర్పించు జాయ్ ఫిల్మ్స్ వారి:

భీమప్రతిజ్ఞ (కన్నడ)

దర్శకత్వం: చంద్రకాంత్ పాటలు, మాటలు: అనిశెట్టి

కమల్ - హైదరాబాద్ ప్రభాత్ - నిజామాబాద్

ప్రతిరోజు 8 ఆటలు: 2-45, 6-15, 9-30

— మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్

4 వ సంయుక్త వారం

హృద్యమైన పాటలు, అద్భుత సన్నివేశాలతో విశోదాత్మక చిత్రం

డిమ్ ప్లే ఫిల్మ్స్:

ఏక్ సపేరా ఏక్ లుటేరా

తా॥ ఫిరోజ్‌ఖాన్, కుమ్ కుమ్, ఉమాదత్, సుందర్.

నిర్మాత అండ్ దర్శకుడు: నరేష్‌కుమార్ సంగీతం: ఉషాఖన్న

దిల్‌షాద్ - హైదరాబాద్ అజంతా - సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు ప్రకాష్ - గుల్బర్గా

—శ్రీ పిక్చర్స్ రిలీజ్.

నేడే చూడండి నేడే చూడండి

కన్నుల మిరిమిట్లుగొల్పేటి సాహసోపేత గాథాచిత్రం

సీనా చిత్రా ప్రెజెంట్స్:

* "బేఖబర్" *

(పయోజనులకు మాత్రమే)

తా॥ ధారాసింగ్, సయీదాఖాన్, పైలేష్, అన్వర్, మధుమతి, జీనత్ (సీత), శ్యామ్‌కుమార్, ఎల్. కొంతెకి (రెజ్లర్), రీటా (బ్యాలరెట్ డ్యాన్సర్), పద్మిని, భగవాన్.

దర్శకత్వం: నానాభాయ్ భట్ సంగీతం: యస్. మహిందర్

రాయల్ - హైదరాబాద్ మనోహర్ - సికింద్రాబాద్

నేడు 4 ఆటలు: మ॥ 12-30, 3-30, 6-30, 9-30

మరియు మార్కండేయ - వరంగల్ హబీబ్ - నాందేడ్

—శ్రీ పిక్చర్స్ రిలీజ్

గుండె జబ్బులను నిరోధించడం

(3 వ పేజీ తరువాయి)

ఆ వ్యాధి యొక్క మొదటిచిహ్నాలు కనిపించిన తరువాత జాగ్రత్త తీసుకోవడం కాదు. బాల్యం నుంచి కూడా జాగ్రత్త తీసుకోవాలి. మనిషి యొక్క మానసిక అభివృద్ధి, నరాల పరిస్థితి సాధారణముగానే వుండాలి. అన్ని వయస్సుల లోనూ శరీరవ్యాయామంలాగానే ఇది కూడా అవసరం. నరాలకు ఎక్కువ శ్రమ కలిగించడము, శరీరానికి తగినంతశ్రమ లేకపోవడం, గుండె జబ్బులకు అనుకూల పరిస్థితిని కలిగిస్తాయి.

సరియైన ఆహారం

వ్యాధి నిరోధానికి సరియైనఆహారము చాలా ముఖ్యం. మొదటి విషయం. మితిమీరి తినకూడదు. ముఖ్యంగా వయస్సు మళ్ళిన తరువాత యీ జాగ్రత్త చాలా అవసరం. చిన్నతనంలోనూ యౌవనములోనూ మనుష్యులు ఎక్కువ చురుకుగా వుంటారు గనుకనూ; శరీరవ్యాపార క్రమాలు ఎక్కువ చకచకా జరుగుతూ వుంటాయి గనుక మా మితిమీరిన భోజనంవల్ల వయసు మళ్ళిన వారిలో వచ్చేజబ్బులు రావు. స్థితి వివరణ సమాచారాన్నిబట్టి చూస్తే మా మూలు బరువుకంటే, విపరీతమైన లావు, బరువుగల్గిన వారిలోనే గుండె జబ్బుల మూలముగా ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయి.

రెండవది: కొవ్వు పదార్థాలను, ముఖ్యంగా జంతువులకు సంబంధించిన కొవ్వు పదార్థాలను తక్కువగా తీసుకోవాలి. అవి ఎక్కువగా తీసుకుంటే రక్తనాళాలు బిరుసెక్కడం, పూడిపోవడం లాంటి వ్యాధులు రావచ్చు. వాటికి బదులు నువ్వుల నూనె, సూర్యకాంత గింజలనూనె, అవిసె నూనె లాంటి వెజటబుల్ నూనెలు తీసుకోవడం మంచిది.

మనం తీసుకునే ఆహారంలో తగినన్ని విటమినులు, మాంసకృత్తులు వుండాలి. రక్తనాళాలు బిరుసెక్కడము పూడిపోవడంలాంటి వ్యాధులు వున్నవారు మాంసాహారం మానవలసిందేనా అని తరచు అడుగుతూ వుంటారు. అది తినడంవల్ల వ్యతిరేక సూచనలేవీ కనబడకపోతే దానిని మానుకోనక్కరలేదు. ఎందుచేత నంటే మాంసంలో విలువైనమాంస కృత్తులున్నాయి. రక్తనాళాలు బిరుసెక్కడం, పూడిపోవడములాంటి వ్యాధులను నివారించడానికి తోడ్పడే ప్రత్యేక పదార్థాల నిర్మాణానికి అవి ఉపయోగపడతాయి. మెత్తని లేత మాంసం, బాగా ఉడకబెట్టి తింటే మంచిది. జున్ను కూడా ఎక్కువ మాంసకృత్తులను యిస్తుంది. ఉప్పు విషయం ఒకటి చాలా ముఖ్యం. ఎక్కువ ఉప్పు తీసుకోవడంవల్ల రక్తపుపోటు ఎక్కువ అవుతుంది. తత్ఫలితంగా రక్తనాళాలు బిరుసెక్కడం, గుండె నొప్పి, గుండె కండరాలు సరిగా పనిచేయకపోవడములాంటి వ్యాధులు రావచ్చు. వయస్సు ముదురుతున్న కొద్దీ చప్పిడి ఎక్కువ తినడం మంచిది.

వైద్య సహాయం

మందుల సహాయంతో రోగ నిరోధం విషయానికివస్తే, చాలా మందుల పేర్లు చెప్పవచ్చు. ప్రధానముగా రక్తపుపోటును తగ్గించే మందులు. అవి బాగానే పనిచేస్తున్నాయి. కాని అన్ని సందర్భాల లోనూ కాదు. ఇప్పుడు కొన్నికొత్త మందులుకూడా వస్తున్నాయి. అవి వ్యాధిని ముదరకుండా చేయడమే కాక, రక్తపుపోటు వున్న వారిలో రక్తనాళాలు బిరుసెక్కడముగాని పూడిపోవడంగాని సంభవించకుండా నిరోధిస్తాయి. ఈ వ్యాధులు సరాకుండా చేసే సాధనాలు కూడా వున్నాయి. అదేమంటే విటమిను బి 6, విటమిను బి 12 నికోటినిక్, అస్కార్బిక్ యాసిడ్సును తీసుకోవడము.

గతపదేళ్ళలోనూ వైద్యశాస్త్రం సాధించిన మరొక విజయము ఏంటంటే, రక్తనాళాలలో రక్తము గడ్డకట్టకుండా వుంచే మందులను విరివిగా ఉపయోగించడము. ఇవి శరీరంలో రక్త ప్రసారానికి పనులు దించిన కలతల నన్నిటినీ సరిచేస్తాయి.

కడపటి విషయం, ధూమపానం అది గుండెకు హాని చేస్తుంది. ఒక్కవది సంవత్సరాలపాటు కొనసాగించిన పరిశీలనలవల్ల తెలిసినదేమంటే, రోజుకి ఒక ప్యాకెట్టు సిగరెట్లు కాల్చడంవల్ల గుండె కండరాలకు సంబంధించిన వ్యాధుల మూలముగా మరణించే ప్రమాదం రెట్టింపు అవుతుంది. గుండెకు సంబంధించిన వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలలో అతి ముఖ్యమైనది, పొగతాగే అలవాటును పోగొట్టుకోవడం.



హైదరాబాద్-ఎ

సోమవారం ఆగస్టు 9

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తన, 7-30 తె. విజయలక్ష్మి, 8-00 అం-వా, 8-15 లలిత సంగీతం, షేక్ మహబూబ్, 9-30 తెగంఆఖ్ తార్ తుమీ, దా॥దా, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 బేగంఆఖ్ తార్: తుమీఘజల్, 1-30 చిత్రసీమ 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 మరాఠీ శ్రోతలకు, 2-10 ఉ-వా, 2-30 శరణ్ రాణి: నరోద్ రాజేన్ శంకరీ: క్లారినెట్, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రస్తుతాంశము, 6-20 హైదరాబాదు వరె, 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ వరె, 6-40 పరిచయ పథకము 8-50 వి రామ సంగీతం 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 సుబద్ధ సంగీత్: టి.ఎన్. దండాలే, 9-45 రసమయి (విజయవాడ నుండి రిలే), 10-00 భక్తి రంజని (విజయవాడ నుండి రిలే), 10-30 అం-వా, 10-35 ప్రసారసమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వరె 9-00 ప్రసార సమాప్తి.

42.03 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వరె, 1-00 తె విజయ్‌లక్ష్మి, 1-30 హైదరాబాద్ ఎవరె, 2-01 వయొలిన్ నిలయ విద్వాంసుడు, 2-30 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వరె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 కర్ణాటక సంగీత కచేరి (విజయవాడ నుండి రిలే), 8-40 హైదరాబాద్ ఎ వరె. 9-15 లలిత సంగీతము: ఆర్. బాలసరస్వతి, 9.30 వయొలిన్: నిలయవిద్వాంసుడు, 9-45 హైదరాబాదు ఎ వరె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

867.1 మీ (340 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగం, 7-30 తె. చంద్రమౌళి, 8-00 అం-వా, 8-15 లలిత సంగీతము (హైదరాబాద్ నుండి రిలే), 8-30 హైదరాబాద్ వరె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 తె. చంద్రమౌళి, 1-30 లలితసంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, (హైదరాబాద్ నుండి రిలే). 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 అయ్యగారి సోమేశ్వర్‌రావు: వీణ, తె. సింహాచలశాస్త్రి మృదంగము, 8-40 లలిత సంగీతం, 8-55 ప్రస్తుతాంశము. 9-00 అం-వా, 9-15 ఆంగ్లములో, 9-25 వి రామ సంగీతం, 9-30 ఆంగ్లంలో, 9-40 వి రామ సంగీతం, 9-45 రసమయి (హైదరాబాదు నుండి రిలే), 10-00 భక్తి రంజని, 10-30 అం-వా 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-తిరుపతి బస్సు

హైదరాబాదు, ఆగస్టు 7

కర్నూలు జిల్లా బనగానపల్లి, కోయిలకుంట్ల, కడప జిల్లా జమ్మలమడుగు, ప్రొద్దుటూరు గ్రామ ప్రజలు రవాణాశాఖా మంత్రి శ్రీ గురుమూర్తికి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

హైదరాబాదునుండి, కర్నూలు, పాణ్యం, బనగానపల్లి, కోయిలకుంట్ల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరులమీదుగా తిరుపతికి ఒక రోడ్డు రవాణా శాఖ బస్సును నడపమని ఆ వినతి పత్రంలో కోరారు.

ప్రస్తుతం హైదరాబాదునుండి తిరుపతివెళ్ళే బస్సు, కర్నూలు, నంద్యాల, ఆళ్ళగడ్డ, దాగలమర్రి, బ్రదుకూరు మీదుగా నడుస్తున్నది.

వినతి పత్రంలో విషయాన్ని పరిశీలిస్తామని మంత్రి చెప్పారు.

యామినీ కృష్ణమూర్తి నృత్యం!

మ్యూజిక్, ఆగస్టు 7

ప్రస్తుతం యిక్కడ జరుగుతున్న రాకపోకల ప్రదర్శనలో పాల్గొంటున్న వివిధ దేశాలలో భారతదేశము కూడా ఒకటి. మొన్న ఒకరోజున భారతీయ ప్రదర్శనా విభాగంలో ఎంతో వైభవముగా వేడుకలు జరిగాయి భారతీయ జానపద వాతావరణం, లలిత కళలు, ఆర్థిక వ్యవస్థ, రవాణా సమస్యలన్నింటిని యీసందర్భములో ప్రదర్శించారు. అన్నింటికన్నా ముఖ్యమైన అంశము యామినీ కృష్ణమూర్తి ప్రదర్శించిన నృత్యం. భారత దేశపు ప్రతినిధిగా వెళ్ళిన యీ మె నృత్యాన్ని చూచిన జర్మన్‌లంతా ముగ్ధులైనారు అందుకే చూచినవారంతా "ఇండియా ఈస్ ఆల్వేస్ ఫస్టు" అన్నారు.

(యు పి. ఎస్)

అంజలి - సికింద్రాబాద్

ప్రతిరోజు ఉ॥ 10-30కు

ప్రత్యేక ఆట:

మిస్టర్ ఎక్స్ ఇన్ బాంబే

తా: కిషోర్‌కుమార్, కుమ్ కుమ్.

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

రేట్లు: 40, 80 పైసలు, రు. 1-20, రు. 1-60.

10 వ సంయుక్త వారం

మహాప్రభా ఫిల్మ్స్ సమర్పించు:

పూర్ణిమ

సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

మాటలు, పాటలు: ఎస్. ఎమ్. అబ్బాస్

తా: మీనాకుమారి, ధర్మేంద్ర, అనితాగుహ, నజీర్ హుసేన్, దుర్గాఖోటె, ప్రవీణ్ చౌదరి, కాల్లు, మహమూద్.

నౌరంగ్ - హైదరాబాద్ మినర్వా - సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

నేడే చూడండి

ఆంఫిబియన్ మ్యాన్

- THE AMPHIBIAN MAN -

(సోవోకలర్) (ఇంగ్లీష్)

అలంకార్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 8 ఆటలు: 3-30, 6-30, 9-30

మెర్సర్స్: ఆలిండియా పిక్చర్స్ 1/155 మౌంట్‌రోడ్, మద్రాస్-2 ద్వారా రిలీజ్

10 వ సంయుక్త వారం

గౌరీప్రొడక్షన్స్:

ఆకాశరామన్న

దర్శకత్వం: జి. విశ్వనాథం. సంగీతం: కోదండపాణి

తా: కాంతారావు, రాజశ్రీ, రాజనాల, సత్యనారాయణ, ఎల్. విజయలక్ష్మి, మీనాకుమారి.

రీగల్ - ఖైరతాబాద్

రాజేశ్వర్ - సికింద్రాబాద్

ఆటలు: 2-00, 5-45, 9-15

మరియు జి. ఆర్. టాకీస్ హన్మకొండ

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

దీపక్ - హైదరాబాద్ సెలెక్ట్ - జాలారం

రోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

నేడు 4 ఆటలు: ఉ॥ 11-00, 2-15, 6-00, 9-30

రాజశ్రీ ప్రొడక్షన్స్: * దోస్తి *

దర్శకత్వం: సత్యన్ బోస్ సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

తా॥ సుధీర్‌కుమార్, సుశీల్‌కుమార్, నానాపల్సీకర్, లీలాచిట్నీస్, ఆదిభట్ల నారాయణరావు.

హైదరాబాద్ కృష్ణాటాకీస్‌లో పూర్తి మొదటివారం ఉ॥ 11-45 గంటల ఆట కలదు.

కృష్ణ - గుల్జార్‌హౌజ్, హైదరాబాద్

12వ తేది గురువారం వరకు రోజు 4 ఆటలు: ఉ॥ 11-45, 3-00, 6-15, 9-30

సుభాష్ - ముషీరాబాద్

నేడు 4 ఆటలు: ఉ॥ 11-00, 3-15, 6-30, 9-30

అమర్ టాకీస్ - చిక్కడపల్లి

రోజు 3 ఆటలు: 3-15 6-30, 9-30

తదుపరిమార్పు: తాజ్‌మహల్ - మల్లేపల్లి

రుచికరమైన భోజనము - శుచికరమైన ఏర్పాట్లతో

15 ఆగస్టు 1965 నాడే ప్రారంభం

న్యూ ఆంధ్ర హోటల్

(ఉత్కృష్టమైన ఆంధ్ర శాకాహారనిలయం)

సుల్తాన్‌బజార్ (కాంటీ లాడ్జి & రెస్టారెంట్ ప్రక్కన) హైదరాబాద్

ప్రో॥ మర్దనకెట్టి ప్రకాశరావు

(PP)

ప్రతి ఆట, ప్రతి థియేటర్ కిక్కిరిసిన ప్రేక్షకులతో హర్షధ్వనులతో నిండుతున్నది!

మీరూ చూడండి....కుటుంబసమేతంగా ఆనందించండి సంగీత సముద్రాన్ని తలమున్కలుగా తరించండి....

జి. పి. సిప్పీ ఫిలిమ్స్:

మేరెసనమ్

(ఈస్ట్‌మన్ కలర్)

దర్శకత్వం: అమర్ కుమార్

సంగీతం: ఓ. పి. నయ్యర్

లిరిక్స్: మజ్రూ

స్క్రీన్‌ప్లే అండ్ సంభాషణలు: రాజేందర్ సింగ్ బేది

తా: ఆషాపారేఖ్, విశ్వజిత్, ప్రాణ్, రాజేంద్రనాథ్, ధుమల్, అచలసచదేవ్, నజీర్ హుసేన్, దేవ్ కిషన్, ముంతాజ్.

లిబర్టీ ఆషీర్‌బాగ్, హై॥ — ప్రకాష్ మంగల్‌హాట్, హై॥ — నటరాజ్ సికింద్రాబాద్

నేడు 4 ఆటలు: మ॥ 12-00, 3-15, 6-30, 9-45

అన్ని థియేటర్లలో ఉ॥ 10-00 నుండి 1-00 గం॥ మరియు ఆటల సమయాలలో అడ్వాన్సు బుకింగ్.

మొదటి బాల్కు వారాలూ కాంప్లిమెంటరీలు పూర్తిగా నిలిపివేయబడినవి.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

సనత్‌నగర్ పారిశ్రామిక వాడ విస్తరణ

శాసనసభలో ఆర్థిక మంత్రి వివరణ

హైదరాబాదు, ఆగస్టు 6

సనత్‌నగర్ పారిశ్రామిక వాడలో పరిశ్రమలు పెట్టుకోడానికిగాను 91 భవనాలు కట్టి పూర్తి చేయబడ్డాయని వాటిలో 81 పరిశ్రమ యజమానులచే ఆక్రమింపబడ్డాయని ఆర్థిక పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ యం. చెన్నారెడ్డి శ్రీ విజయరాఘవులు చెట్టికి తెలియపరిచారు. ఈ ప్రాంతమును ఇంకా విస్తరింపచేయాలను ఉద్దేశమున్నదని కూడా ఆయన అన్నారు.

సనత్‌నగర్‌తో సహకార ప్రాతిపదికపై గూడా పరిశ్రమలనభివృద్ధిచేయు ఉద్దేశమున్నదని మంత్రి అన్నారు.

ఆర్థికసంవత్సరం 1969-70 అంతంలోపుగా చంచలగూడా వద్ద ప్రభుత్వ ముద్రణాలయము, 108 లక్షల రూపాయల వ్యయముతో కట్టడం పూర్తి అవుతుందనిశాని ముద్రణాలయంతో పాటు సిబ్బంది కి గృహ వసతులు ఏర్పాటుచేయు ఉద్దేశము లేదని ఆర్థిక మంత్రి శ్రీ వేమయ్యకు తెలిపారు.

తెలంగాణా ప్రాంతంలో నాల్గవ తరగతినుండి, ఆంధ్రప్రాంతంలో ఆరవ తరగతినుండి ప్రస్తుతము హిందీభాష బోధింపబడుతున్నదని, కాని ఆంధ్రప్రాంతంలోకూడా ఏదైనా పాఠశాల నాల్గవ తరగతినుండి హిందీ భాషను బోధింపదలచినచో అట్లుచేయుట కేమి అభ్యంతరము లేదని న్యాయ శాఖా మంత్రి శ్రీ వరదాచారి వ్యక్తపరిచారు. ఆంధ్ర తెలంగాణాలలోని నిబంధనావళి ఏకంచేయక పూర్వము పరిస్థితులు విధముగా యుండినందున, ఆంధ్రప్రాంతములో 4వతరగతి నుండే హిందీభాషను నిర్బంధముగా బోధించుటకు చాలినంతమంది హిందీ అధ్యాపకులు దొరకుట దుర్లభముగా ఉన్నందున ఈ భేదము అట్లే ఉండిపోవుటకు కారణమయినదని ఆయన వివరించారు.

న్యాయ శాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఆంధ్ర విశ్వవిద్యాలయములో కెలికమ్యూనికేషన్ లు వాటిపై ఇంజనీయరింగు అను విషయములు బోధించుటకు ఇంతకు పూర్వం నుంచే తగు ఏర్పాట్లు చేయబడి ఉన్నాయి కాని రాష్ట్రములోని తక్కిన రెండు విశ్వవిద్యాలయాల్లో ఈవిషయములు ఇంకా ప్రవేశపెట్టబడలేదని శ్రీ వి. విశ్వేశ్వరరావుకు జవాబిస్తూ వివరించారు.

శ్రీ వేమయ్యకు జవాబిస్తూ రాష్ట్రములో పాలిటెక్నిక్కులు అభివృద్ధి పరచుటకు పెద్ద పథకమేమి యూ తయారుచేయబడలేదని మంత్రి చెప్పారు.

ఆరోగ్యశాఖామంత్రి శ్రీ శివరాంప్రసాద్ ప్రస్తుతము రాష్ట్రములో 3365 జాతీయ మలేరియా నిరోధక కార్యక్రమయూనిట్లు పనిచేయుచున్నాయని కాని రాష్ట్రములో మలేరియా వ్యాధిని నిర్మూలించుటకు వారికేమి కాల నిర్ణయము విధింపలేదని శ్రీ సి. డి. నాయుడు ఇంకా ఇతరులకు జవాబిచ్చారు.

ఈసిబ్బందిని పోషించుటకు ఏర్పాట్లు చేయు ప్రత్యేక సంఘమువారు జూనియరు మలేరియా ఇన్స్పెక్టర్లు, మలేరియా సర్వేలైన్సు ఇన్స్పెక్టర్లు ఈ వ్యాధిని నిరోధించుటలో వారు గడించిన అనుభవము వృథా పోకూడదని వారికి తగు శిక్షణనిచ్చి వారిని కుటుంబ నియంత్రణ ఆరోగ్యఅసిస్టెంట్లుగా ఉపయోగించుకోవలెనని సిఫార్సుచేసినట్లు మంత్రి వివరీకరించారు. కాబట్టి వీరి సిఫార్సులను ప్రభుత్వంఅమలులోపెట్ట దలిచిందనికూడాఆయనవెల్లడిచేశారు.

సాంస్కృతిక శాఖామంత్రి శ్రీ యం.ఆర్. అప్పారావు ప్రతి జిల్లా ముఖ్య పట్టణములోను ఒక వస్తు ప్రదర్శనశాల నిర్మించు విషయం పరిశీలనలో ఉన్నదని కాని వాటి కేమియూ యింతవరకు నిధులు కేటాయింపబడలేదని వ్యక్తపరిచారు.

సంఘ సంక్షేమ శాఖా మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి వడ్డెజాతికి సంబంధించిన విద్యార్థులకు ఇంతకుపూర్వము అమలులో ఉండిన వేతనము పూర్తి మినహాయింపు పద్ధతి రద్దుచేయబడిందని ప్రభుత్వము వారు పాఠశాలలకు యింతవరకు ఏలాటి ఉత్తర్వులు ఇవ్వలేదని శ్రీ వేమయ్యకు జవాబిస్తూ వివరీకరించింది.

మరియు శ్రీ రాజగోపాల్ నాయుడికి జవాబిస్తూ 1964-65 సంవత్సరములో 4.60 లక్షలు సంఘ సంక్షేమ రంగమునకు 3.26 లక్షలు ఆటవీశాఖలో భూసారము నిల్వచేయు రంగమునకు 1965-66 సంవత్సరములో పిట్టకొక్కుదానికి క్రమముగా 3.02 లక్షలు, 4.42 లక్షలు కేటాయింపు చేయబడినవనియు, ఆటవీ శాఖద్వారా కాఫీతోటల పెంపకము అభివృద్ధి చేయబడుననియు శ్రీమతి లక్ష్మీబాయి వ్యక్తపరిచారు.

ప్రతిపక్షనాయకుడు మరియు పెరండరీ మల్టిపర్పస్ హైస్కూలుకు మొదటిగ్రేడ్ హిందీపండితుల పోస్టునుఒకటిమంజూరు చేయడానికి ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని నేడు శాసనసభలో ఒక ప్రశ్నకు విద్యాశాఖమంత్రి సమాధానమిచ్చారు. రాష్ట్ర హిందీ పండితుల నియామకానికి నూరుశాతం సహాయం ఇస్తున్నది.

జనరల్ కరియప్ప విమర్శలపై అసెంబ్లీ పరిశీలన

మంగళవారానికి వాయిదా

హైదరాబాద్ ఆగస్టు 7

జనరల్ కె. యం. కరియప్ప జూలై 19 వ తేదీ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో వ్రాసిన వ్యాసాన్ని పురస్కరించుకొని ఆతనిపైన, ప్రతిపక్ష ప్రధాన సంపాదకుడు మరియు ప్రచురణకర్తపైన కమ్యూనిస్టు ప్రతిపక్షనాయకుడు మరికొందరు ప్రతిపాదించిన సభాహక్కుల తీర్మానాలు నేడుశాసనసభలోపట్టుకొని క్షణాలసమయంతర్వాత చర్చకువచ్చాయి. క్రియయుతులు పి. వెంకటేశ్వర్లు, నేషనల్ డెమోక్రాట్స్ నాయకుడు తెన్నేటి విశ్వనాథం, వామిలాలగోపాల కృష్ణయ్య ఈ తీర్మానాలను సభాహక్కుల కమిటీకి నివేదించాలని కోరగా నాయుడు ఇంకా ఇతరులకు జవాబిచ్చారు.

ఈవ్యాసం దేశ సాధారణ అంతరంగిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వ్రాయబడినదని ప్రత్యేకముగా పరిశీలించవలసిన అవసరం శాసనసభ్యులనుగాని లేక శాసనసభనుగాని విమర్శించే హక్కు పొరుగునికి ఉన్నదా లేదా అనేదేనని శాసననిర్మాణ సంస్థలలో పరస్పరదూషణఉండుటుందా లేదాఅనేది మరొకఅంశమని అన్నారు.

శ్రీ వెంకటేశ్వర్లు: సభాహక్కుల కమిటీ ఈఅంశాన్ని పరిశీలించి తగునిర్ణయాన్ని చేయాలి. జనరల్ కరియప్ప అందుఉపయోగించిన భాషఎట్టిదో పరిశీలించవలెను.

తెన్నేటి విశ్వనాథం: శాసన సభ్యులను విమర్శించడానికి చాకచక్యంతో కూడినపద్ధతిఒక్కటి ఉద్దేశించకుండా సాధారణ ధోరణిలో వ్రాయడమే, దీనిని తేలికగా తీసుకోరాదు. పలువురి బదుకోట్ల ప్రజల సమస్యల చర్చించే శాసన సభ్యులకు ఏమైనా గౌరవ మర్యాదలు ఉండాలా లేదా? సాధారణ వ్యక్తికాదు ఈ విమర్శల చేసింది. ప్రివిలేజ్ కమిటీ ఈ అంశాన్ని పరిశీలించి రిపోర్టును అందించిన తర్వాత తిరిగి సభలో సభ్యులుదానినిక్షుణ్ణంగా చర్చించవచ్చును.

శ్రీ రామచందరు దేశ్‌పాండ్ (స్వ) జనరల్ కరియప్ప వ్యాసంలో పెక్కు విషయాలు వ్యాసుని ఈ ఒక్క అంశాన్ని విడదీసి చూడటం సరికాదని శాసన సభ్యులు ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తున్నారో ఎవరు శాసన సభ్యుల ఎన్నుకున్నారో అట్టి ప్రజలకు విమర్శించే అధికారం ఉండగూడదనడం చాలా దురదృష్టకరమైన అంశం మన్నారు. ప్రతి విమర్శను సభహక్కులకు భంగకరంగ తీసుకొన రదన్నారు.

ఉగాండా ప్రధాని స్వదేశ ప్రయాణం

బొంబాయి, ఆగస్టు 7

యుగాండాప్రధానిమిల్టన్ ఒబోటె నేటి ఉదయం విమానంలో స్వదేశం బయలు దేరారు. వీరుఆరుతోజలపాటు భారతదేశంలోఅధికారపర్యటనజరిపారు

శ్రీ లచ్చన్న, దేశపాండే (స్వ) కొండా లక్ష్మణ్ (కాం) పార్లమెంటు మరియు శాసన సభ్యులు ప్రజల ప్రతినిధులే కావున వారిని విమర్శించేహక్కు ప్రజలకు కలదని అన్నారు. న్యాయశాఖ మంత్రి శ్రీ వరదరాజా రావు కొన్ని సంవత్సరాలమండి పెక్కువర్గాలు శాసన నిర్మాణ విభాగాన్ని విమర్శిస్తుండటం కాన్పిస్తున్నదని ఇట్టి ప్రమాదకరమైన ధోరణిని శాసన సభలు ఈ అంశాన్ని పరిశీలించాలని కోరారు. సభాహక్కుల కమిటీకి ఈతీర్మానాల నివేదించేముందు మరికొంత పరిశీలన అవసరమన్నారు. స్పీకర్ ఈ ప్రతిపాదనను అంగీకరించి వచ్చే మంగళవారం తిరిగి చర్చకుపెట్టగలనని ప్రకటించారు.

శ్రీ పి. వెంకటేశ్వర్లు: "ఈవ్యాసం లో పేదప్రజల మెంటులోను, రాష్ట్ర శాసనసభ లందును పరస్పర దూషణలకే యెక్కువ సమయం వృథా అవుతుందని కుక్కలవలె కొట్లాడుకుంటారన్న విమర్శ సభాగౌరవానికి భంగకరమని శాసనసభల నిర్వహణ స్పీకర్ మరియు సభ్యుల గూర్చి అందు వెలువరించిన అభిప్రాయాలు గౌరవప్రతిష్ఠలకు భంగకరంగా ఉన్నాయన్నారు.

స్పీకర్ ఈ సందర్భంలో జోక్యం కలిగించుకొని ఆ వ్యాసం దేశ సాధారణ అంతరంగిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వ్రాయబడినదని ప్రత్యేకముగా పరిశీలించవలసిన అవసరం శాసనసభ్యులనుగాని లేక శాసనసభను గాని విమర్శించే హక్కు పొరుగునికి ఉన్నదా లేదా అనేదేనని శాసననిర్మాణ సంస్థలలో పరస్పరదూషణఉండుటుందా లేదాఅనేది మరొకఅంశమని అన్నారు.

ఉత్తర వియత్‌నామ్ దురాక్రమణ మానితే శాంతి ఏర్పడుతుందట

వాషింగ్‌టన్, ఆగస్టు 7

ఉత్తర వియత్‌నామ్ దక్షిణ వియత్‌నామ్‌పై దురాక్రమణను మానడమే వియత్‌నామ్‌లో సత్వర శాంతి స్థాపనకు మార్గాన్ని సుగమం చేస్తుందని ఘనా విదేశాంగ మంత్రి ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న తెలిపారు.

వియత్‌నామ్ పరిస్థితిపై ఘనా అధ్యక్షులు ఎన్‌క్రుమాకుండి ప్రత్యేక సందేశాన్ని విదేశాంగ మంత్రి లెగ్గు జాన్సన్ సాక్షి తెచ్చాడు. ఆతను ప్రెసిడెంట్ జాన్సన్‌ను కలసినప్పుడు పై విధంగా తెలిపారు.

ఘనా విదేశాంగ మంత్రి జాన్సన్‌ను కలసి పరిహేను నిముషాలు సంప్రదించారు. వియత్‌నామ్ సమస్య పరిష్కార కృషిలో ఘనా అధ్యక్షులు ఎన్‌క్రుమా ఒకతడవ హానోయ్ వెళ్ళిరాదలుస్తున్నాడట.

వాగనాయకుని మృతి

షిల్లాంగ్, ఆగస్టు 7

నాగ రాష్ట్రంలో అధికారం మందున్న నేషనల్ పార్టీ అధ్యక్షుడు ఖెలోషిసెమా (46) పుట్టకురుపువ్యాధి వల్ల గతరాత్రి షిల్లాంగ్‌లోని వెస్ట్ మిషన్ ఆసుపత్రిలో చనిపోయారు. ఆయనకు భార్యఉన్నది. ఆయన నాగ రాష్ట్ర శాసనసభ్యుడు కూడా.

ప్రేక్షకులకు గమనిక

ఒక వారము పూర్తిగా ప్రతిరోజు ఉ॥ 11-45 గం. ఆట నడచును.

దోస్తి

కృష్ణ

గుల్జార్‌హౌజ్, హైదరాబాద్

11వ మహత్తరమైన (సోలో) వారం!

బసంత్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

—వాణి రిలీజ్

17 వ ప్రఖ్యాత వారం

వాసుమీనన్:

ఖాన్‌దాన్ (ఈస్ట్‌మన్ కలర్)

తా: సునీల్‌దత్, నూతన్, ప్రాణ్, లలితాపవార్, ముంతాజ్, ఓంప్రకాష్

జుమ్‌లుద్ మహల్ - ఏర్‌కండిషన్డు, హైదరాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

12-8-65 నుండి:

శ్రీ సాయిటాకీస్-లాలాగూడ

ఆగస్టు 12వ తేదినుండి 15 వరకు ప్రతిరోజు 4 ఆటలు: మ॥ 12-00, 3-15, 6-30, 9-30

12-8-65 గురువారం

ఉ॥ 11-00కు విడుదల

యువతరానికి జాతీయతా స్ఫూర్తిని ప్రసాదించగల మహోజ్జ్వల గాథ....

శౌర్యం, త్యాగం, ప్రేమ ముప్పిరిగొనజేయు విశ్వజనీన విశిష్ట చరిత్ర....

పరమోత్కృష్టమైన "విశ్వరూప సందర్శన" దృశ్యానికి మనోహరమైన పంచరంగుల పరాకాష్ఠ....

రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

వీరాభిమన్యు

నిర్మాత: సుందర్‌లాల్ నహతా - డూండి

దర్శకత్వం: వి. మధుసూదనరావు

సంగీతం: కె. వి. మహాదేవన్

తా: ఎన్. టి. రామారావు, శోభన్‌బాబు, కాంచన, జి. వరలక్ష్మి, పద్మనాభం, గీతాంజలి, ఎస్. వరలక్ష్మి.

ప్రభాత్ హైదరాబాద్ — కమల్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

గురువారం 12 నుండి ఆదివారం 15 వరకు ప్రతిరోజు 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30

అన్ని థియేటర్లలో ఆటల సమయాల్లో అడ్వాన్సు బుకింగ్.

మరియు రాజరాజేశ్వరి-వరంగల్ — రమేశ్-నిజామాబాద్

6 వ జయప్రదమైన సంయుక్తవారం



పద్మనాభం సమర్పించు

రేఖా & మురళీ ఆర్ట్స్

దేవత

తా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, పద్మశ్రీ నాగయ్య, నిర్మల, పద్మనాభం, గీతాంజలి, మాస్టర్ మురళి (ఫూన్సీ ది డాగ్), వంగర.

నిర్మాణం: బి. పురుషోత్తం — సంగీతం: ఎస్. పి. కోదండపాణి

దర్శకత్వం: కె. హేమాంబరధరరావు

సాగర్ హైదరాబాద్ — అంజలి సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు. 2-15, 6-00, 9-30

మరియు లక్ష్మి-వరంగల్ — అశోక్-నిజామాబాద్

—వాణి రిలీజ్

Edited Printed and published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd. Golkonda Printing Press, Hyderabad (A.P.)